RNI Reg.No. TELTEL/2017/74417

# తొలి పలుకు

THOLI PALUKU, Telugu Fortnightly

సంపాదకులు : డి.కుమార స్వామి

హైదరాబాద్ 01 , జూన్, 2018 సంపుటి : 1 సంచిక 16 పేజీలు : 8 రూ : 10/-

## పాస్‌బుక్ ఉన్న ప్రతీ రైతుకు బీమా : హరీష్‌రావు



వికారాబాద్, మే 28 : వచ్చే ఆగస్టు 15వ తేదీ నుంచి పట్టాదార్ పాస్ బుక్ ఉన్న ప్రతీ రైతుకు బీమా సౌకర్యం కల్పిస్తామని నీటిపారుదల, మార్కెటింగ్ శాఖ మంత్రి హరీష్‌రావు స్పష్టం చేశారు. ఏ కారణంతో రైతు చనిపోయినా రూ. 5 లక్షలు వారి కుటుంబ సభ్యులకు అందజేస్తామని మంత్రి చెప్పారు. నవాబ్‌పేట మండలం చించల్‌పేట గ్రామంలో రూ. 3.30 లక్షల నిధులతో విద్యుత్ సబ్ స్టేషన్, ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మంత్రులు హరీష్‌రావు, పట్నం మహేందర్‌రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షపాతి అని ఉద్ఘాటించారు. రైతులకు సాగునీరు, ఉచిత విద్యుత్, రైతుబంధు పథకం ద్వారా ఎకరానికి రూ. 4 వేల పెట్టుబడి అందిస్తున్నామని తెలిపారు. మళ్లీ ఇప్పుడు రైతులకు రూ. 5 లక్షల ఉచిత బీమా కల్పిస్తున్నామని పేర్కొన్నారు. దేశంలో ఏ సీఎం చేయని విధంగా.. రాష్ట్రంలో రైతు సంక్షేమ కార్యక్రమాలను కేసీఆర్ అమలు చేస్తున్నారని చెప్పారు. చించల్‌పేటలోను 643 మంది రైతులకు రూ. 80 లక్షలు రైతుబంధు పథకం ద్వారా అందించామన్నారు. యాసంగి పంటకు మరో రూ. 80 లక్షలు ఇస్తామన్నారు. గ్రామ ప్రజలు ఎస్‌బీఐ బ్యాంకు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ అంశాన్ని వికారాబాద్ జిల్లా కలెక్టర్‌కు అప్పగిస్తున్నామని మంత్రి హరీష్‌రావు తెలిపారు. చించల్‌పేట గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు.

## కేంద్ర హోంశాఖ మంత్రి రాజ్ నాథ్ తో సీఎం కేసీఆర్ భేటీ



కేంద్ర హోంశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్రావు సోమవారం మధ్యా హ్నం భేటీ అయ్యారు. కొత్త జోనల్ విధానం, పునః విభజ న చట్టం లోని పలు అంశాలపై కేంద్ర హోం మంత్రి తో చర్చించా రు. కొత్త రాష్ట్రంలో 7 జోన్లు, 2 మల్టీ జోన్ల వ్యవస్థ ఏర్పాటు చేస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసు కున్న విషయం కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకువచ్చారు. ఉమ్మ డి ఆంధ్రప్రదేశ్ లో అమలులో ఉన్న జోన్ల వ్యవస్థ లలో, మొత్తం ఆరు జోన్లుకు గా ను, నాలుగు ఆంధ్రాలోనూ, 5,6 జోన్లు తెలం గాణలోనూ ఉండేవి. పరిపాలన సౌలభ్యం కో సం తెలంగాణ రాష్ట్రం ఎర్పడిన తరువాత ఉన్న 10 జిల్లాలను 31 జిల్లాలుగా విభజించడం జరిగింది. అన్ని ప్రాంతాల వారికి సమ ప్రాధా న్యత ఇవ్వాలనే లక్ష్యంతో గతంలో "రాష్ట్రపతి ఉత్తర్వులు" ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో అమలు అయ్యాయని అయన కేంద్రమంత్రికి తెలిపారు. మొత్తం 31 జిల్లాలతో కూడిన తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గతంలో అమలైన "రాష్ట్రప తి ఉత్తర్వులు" మరలా తెలంగాణ రాష్ట్రానికి వర్తించే విధంగా, సరికొత్తగా "రాష్ట్రపతి ఉత్తర్వులను జారీ చేసేందుకు చర్యలు తీసు కోవాలని రాజనాథ్ సింగ్ ను ముఖ్యమంత్రి కేసిఆర్ కోరారు. మంత్రివర్గ సమావేశం తరు వాత అయన ఢిల్లీకి వచ్చారు. నాలు గు రోజు లపాటు కేసీఆర్ ఢిల్లీ పర్యటనలో వుం టారు.

## లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో బిసి దళ్ అధ్యక్షులు కుమారస్వామి తదితరులు



యాదాద్రి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న తెలంగాణ బీసీ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు దుంద్ర కుమారస్వామి ,శ్రీనివాస్ ప్రశాంత్ లింగమూర్తి శేఖర్ మరియు ఇతరులు .

యాదాద్రి జిల్లా విద్యార్థి విభాగానికి కమిటీ వేయడం జరిగింది.

యాదాద్రి జిల్లా విద్యార్థి విభాగ అధ్యక్షుడిగా నియమితమైన లింగమూర్తి, యాదాద్రి మండల విద్యార్థి విభాగ అధ్యక్షుడిగా నియమితమైన శేఖర్ మరియు ఈ కార్యక్రమంలో ప్రశాంత్ శ్రీనివాసు ,భానుచందర్ ,రాజేష్ రమణలు, పాల్గొన్నారు


## జన్మదిన వేడుకల ఆహ్వానము



ది లీడర్స్ స్వచ్ఛంద సంస్థ ద్వారా అనునిత్యం ప్రజలకు వారి
సమస్యలను తీర్చడంలో ముందుండి అందరిని ఆదరించి మా
కార్యకర్తలందరికి మార్గదర్శి అయిన
మన జి.వి.ఆర్ అన్న గారి జన్మదిన వేడుకలను
ఘనంగా జరుపుకుందాం. అన్న అభిమానులందరికి
ఇదే ఆహ్వానము.

వేడుకలు జరుపు తేదీ - స్థలం
12 వ తేది, జూన్
అన్నగారి స్వగృహం
రాజ్యలక్ష్మి నివాసం
భాగ్అమీర్ - కూకట్‌పల్లి



కమలాకర్ రెడ్డి

# ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడాకారులకు 2% కోటా-ఉత్తర్వులు జారీ

## క్రీడలకు, క్రీడాకారులకు మేలు చేకూర్చిన సీఎం కేసీఆర్కు ధన్యావాదాలు

## ఇది క్రీడాకారులకు పండుగ రోజు: క్రీడల మంత్రి పద్మారావు

:రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించడంలో ముందున్న తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం అమలు చేసిం ది. ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్రావు హామీమేరకు విద్య, ఉద్యోగాల్లో క్రీడాకారులకు 2శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. గతంలో క్రీడాశాఖకు సంబంధించి ప్రభుత్వ ఉత్తర్వు నంబర్ 74, 2012 ప్రకారం (ఫుట్బాల్, హాకీ, వాలీబాల్, హ్యాండ్బాల్, బాస్కెట్బాల్, టెన్నిస్, టేబుల్ టెన్నిస్, అథ్లెటిక్స్, కబడ్డీ, షటిల్ బ్యాడ్మింటన్, స్విమ్మింగ్, వెయిట్లిఫ్టింగ్, జిమ్నా స్టిక్స్, రెజ్లింగ్, బాక్సింగ్, సైక్లింగ్, రోయింగ్, షూటింగ్, ఫెన్సింగ్, రోలర్స్కేటింగ్, సెయిలింగ్, ఆర్చరీ, క్రికెట్, చెస్, ఖోఖో, జూడో, తైక్వాండో, సాఫ్ట్బాల్, బాడీబిల్డింగ్) గుర్తించిన 29 క్రీడాం శాలకు తాజా జీవో ద్వారా రిజర్వేషన్ సౌకర్యం వర్తిస్తుందని తెలిపింది. ఈ మేరకు రాష్ట్ర క్రీడ లశాఖ క్రీడాకారులకు రిజర్వేషన్లు అమలుచేసే విధంగా కార్యాచరణ ప్రకటించింది. హర్యానా, పంజాబ్, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో అమల వుతున్న రిజర్వేషన్లు మన రాష్ట్రంలోనూ అమల య్యేలా నిబంధనలు రూపొందించింది. సోమ వారం సచివాలయంలో జరిగిన మీడియా సమావేశంలో రాష్ట్ర క్రీడలమంత్రి పద్మారావు గౌడ్ మాట్లాడుతూ క్రీడాకారులకు ఎంతో మేలు చేసే నిర్ణయాన్ని తీసుకున్న సీఎంకు ధన్య వాదాలు తెలిపారు. రాష్ట్రంలోని క్రీడాకారులకు ఇప్పటికే ఉన్నతవిద్యలో కల్పిస్తున్న రిజర్వేషన్లను అన్ని ప్రభుత్వరంగ సంస్థలు, ప్రభుత్వ ఉద్యోగాలకు విస్తరిస్తూ ఉత్తర్వులు జారీచేసినట్లు వివరించారు. గోల్డ్కోస్ట్లో ముగిసిన కామన్వెల్త్ క్రీడల్లో పతకాలు సాధించిన అథ్లెట్ల అభినందన కార్యక్రమం సందర్భంగా క్రీడాకారులకు ఉద్యోగాల్లో రెండు శాతం రిజర్వేషన్ అమలుకు సీఎం హామీఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అత్యం త వేగంగా క్రీడలశాఖ రిజర్వేషన్ కల్పిస్తూ ఉత్తర్వులు జారీచేసినట్లు మంత్రి పద్మారావు పేర్కొన్నారు. రెండు శాతం రిజర్వేషన్ అమలు నిర్ణయంతో క్రీడాకారుల్లో పండుగ వాతావరణం నెలకొన్నదని వెల్లడించారు. ప్రభుత్వ ఉద్యో గాల్లో క్రీడాకారులు రెండుశాతం రిజర్వేషన్ కల్పిస్తూ జారీ చేసిన జీవో వివరాలను క్రీడల కార్యదర్శి బీ వెంకటేశం తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రీడల్లో రాణించాలని క్రీడాకారులకు ఆయన సూచించారు. రోస్టర్ విధానంలో క్రీడాకారులకు 48, 98 పాయింట్లు కేటాయిం చినట్లు, ప్రతి వంద ప్రభుత్వ పోస్టులలో 48వ పోస్టు, 98వ పోస్టు వారిదేనని స్పష్టం చేశారు. ఒలింపిక్స్, ప్రపంచ చాంపియన్షిప్లలో స్వర్ణాలు నెగ్గినవారికి, గ్రాండ్స్లామ్ టోర్నీలతోపాటు చాంపియన్ స్థాయిని బట్టి రిజర్వేషన్ అమలు ప్రక్రియలో క్రీడాకారుల అర్హత నిర్ణయిస్తామని చెప్పారు. ఒకవేళ



అర్హులైన క్రీడాకారులు అం దుబాటులో లేకపోతే ఈ రెండు పోస్టులను ఓపెన్ క్యాటగిరీలో భర్తీ చేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ క్రీడాప్రాధికార సంస్థ(సాట్స్) చైర్మన్ ఏ వెంకటేశ్వరరెడ్డి, సాట్స్ ఎండీ దినకర్బాబు తదితరులు పాల్గొన్నారు

# రైతును రాజు చేసే విప్లవాత్మక కార్యక్రమాలు

దేశంలో ఏ పార్టీ, ఏ నాయకుడు ఆలోచించని విధంగా రైతును రాజు చేయలని  సిఎం కేసిఆర్ నిరంతరం ఆలోచించి విప్లవాత్మకమైన పథకాలు అమలు చేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి అన్నారు. 70 ఏళ్లు పాలించిన కాంగ్రెస్, బిజెపి, ఇతర పార్టీలు ఏనాడైనా రైతు గురించి ఇలా ఆలోచించారా? అని ప్రశ్నించారు. రైతు బంధు కార్యక్రమంలో భాగంగా వడ్లకొండ గ్రామం, జనగామాలో నేడు రైతులకు పాస్ బుక్కులు, చెక్కులను ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి పంపిణీ చేశా రు. జనగామా ఎమ్మెల్యేగా ఉండి, భారీ నీటి పారుదల శాఖ మంత్రిగా ఇక్కడి నుంచి పని చేసిన పొన్నాల లక్ష్మయ్య ఏనాడైనా ఇక్కడి చెరువులను నింపాలని ఆలోచించారా? రైతుకు పెట్టుబడి ఇవ్వాలనిగానీ, రైతుల రుణాలు మాఫీ చేయాలనిగానీ ఆలోచించారా? అని ఉప ముఖ్యమంత్రి అడిగారు. కాంగ్రెస్ నేతలకు ఎన్నడూ ఈ ఆలోచన ఎందుకు రాలేదన్నారు. నాలుగేళ్ల క్రితం వ్యవసాయం ఎంత సమస్యగా ఉంది, కరెంటు రాక, ఎరువులు, విత్తనాలు అందుబాటులో లేక, సాగునీటి గురించి పట్టించుకోక రైతును తీవ్ర అవస్థల పాలు చేశా రన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక టిఆర్ఎస్ మేనిఫెస్టోలోనే తాము అధికారం చేపడితే వ్యవసాయానికి పగటిపూట 9గంటల ఉచిత్ విద్యుత్ ఇస్తామని, రైతుకు లక్ష రూపాయల లోపు రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చామని, అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని నెరవేర్చామని చెప్పారు. ఎరువులు, విత్తనాలకు ఇబ్బంది లేకుండా ముందే స్టాక్ చేసి పెడుతున్నారని, సాగునీరు అందించేందుకు చెరువులల్లో నీరు నింపుతున్నారని, సాగునీటి ప్రాజెక్టులు నిర్మిస్తున్నారని తెలిపారు. ఇప్పుడు రైతు పెట్టుబడి కోసం ఎకరానికి 4000 రూపాయల చొప్పున ఏటా 8000 రూపా యలు అందిస్తున్న ఏకైక సిఎం కేసిఆర్ అ న్నారు. రైతు ప్రమాద వశాత్తు చనిపోతే ఆయన కుటుంబానికి 5 లక్షల రూపాయల బీమా కల్పించే రైతుబీమా పథకాన్ని ఈ ఏడాది జూన్ 2 నుంచి అమలు చేయనున్నారని చెప్పారు. రైతును రాజు చేసే పథకాలు అమలు చేయడంతో పాటు పేదింట్లో ఆడపిల్ల పెళ్లి కోసం మొదట్లో 51వేల రూపాయలు ఇచ్చా రని, అవి సరిపోవని దానిని 75వేల రూపాయలు చేశారని, ఇంకా సరిపోవడం లేదని సిఎం స్వయంగా గుర్తించి దానిని ఇప్పు డు 1,00,116 రూపాయలకు పెంచారన్నారు. అదేవిధంగా 16 వస్తువులతో కేసిఆర్ కిట్ ఇస్తున్నారని, గర్భిణీ స్త్రీలకు ప్రసవం ముందు, తర్వాత ఆరు నెలల పాటు నెలకు 2000 చొ ప్పున 12000 రూపాయలు, ఆడపిల్ల పుడితే అద నంగా 1000 రూపాయలు కలిపి 13000 రూపాయలు ఇస్తున్నారని చెప్పారు. దేశంలో ఎక్కడా లేనన్ని గురుకులాలు ఏర్పాటు చేశారన్నారు. ఇలాంటి పథకాలు దేశంలో ఎక్కడైనా అమలు చేస్తున్నారా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అన్ని వర్గాల కోసం నిత్యం ఆలోచిస్తున్న సిఎం కేసిఆర్ ను నిండు మనసుతో ఆశీర్వదిం చాలని కోరారు. అనంతరం రైతులకు పాస్ బుక్కులు, చెక్కులు పంపిణీచేశారు.



### రంజాన్ సందర్భంగా

# రెండు లక్షల మందికి దుస్తుల పంపిణీ

రంజాన్ పండు గను పురస్కరించుకొని గ్రేటర్ హైదరాబాద్లో రెండు లక్షల మందికి ఉచితంగా నూతన వస్త్రాలను పంపిణీ చేయనున్నట్టు నగర మేయర్ బొంతు రామ్మోహన్ తెలిపారు. రంజాన్ పండుగ ఏర్పాట్లపై నేడు జీహెచ్ఎంసీ కార్యాలయంలో కార్పొరేటర్లు, మైనార్టీ సంక్షేమ శాఖ, జీహెచ్ ఎంసీ, పోలీసు శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. డిప్యూటి మేయర్ బాబా ఫసియుద్దీన్, మైనార్టీ సంక్షేమ శాఖ సలహాదారు ఎ.కె.ఖాన్, జీహెచ్ఎంసీ కమిషనర్ డా.బి.జనార్థన్రెడ్డి, మైనార్టీ సంక్షేమ శాఖ డైరెక్టర్ షానవాజ్ ఖాసిమ్, రాచకొండ పోలీసు కమిషనర్ మహేష్ భగవత్ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సంద ర్భంగా మేయర్ రామ్మోహన్ మాట్లాడుతూ తెలంగా రాష్ట్ర ఆవిర్భావ అనంతరం అన్ని మతా ల పండుగలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వ హిస్తుందని,  హైదరాబాద్ నగరంలో 400లకు పైగా మజీద్లకు లక్ష రూపాయల చొప్పున నగదు పంపిణీ కూడా చేపడుతున్నామని తెలిపారు.

రంజాన్ మాసంలో ఏవిధమైన ఇబ్బందులులేకుండా ఉండేందుకుగాను శానిటేషన్, లైటింగ్ ఇతర మౌలిక సదుపాయల కల్పనలో ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. రూ. 2.50కోట్ల వ్యయంతో అదనపు లైటింగ్ ఏర్పాటు చేస్తు న్నామని, అన్ని మజీద్లు, ఈద్గాల వద్ద రోడ్ల మరమ్మతులు, శానిటేషన్కు ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. జీహెచ్ఎంసీలోని కార్పొరేటర్లు, కో-ఆప్షన్ మెంబర్లకు ఒకొ క్కరికి రెండు మజీద్లకు లక్ష రూపాయల చొప్పున 500 గిఫ్ట్ ప్యాక్లను అందించ నున్నామని తెలిపారు. డిప్యూటి మేయర్ బాబా ఫసియుద్దీన్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన తేదీన నిరుపేద ముస్లీం లబ్దిదా రులకు గిఫ్ట్ ప్యాక్ల పంపిణీతో పాటు విందు భోజనం ఏర్పాటు చేయాలని సూచించారు.



## తొలిపలుకు
## సంపాదకీయం

### రాజకీయ పార్టీలు ఎన్నికల శంఖారావం

వానాకాలం రానేలేదు మేఘాలు అమలుకున్నాయి. 2019 ఇంకా చాలాదూరమే ఉంది. అప్పుడే ఎన్నికల రోజులు దగ్గర పడినట్టుగా వాతావరణం కనిపిస్తుంది. ఇప్పటి నుంచే రిహార్సల్ అవసరమని ఇంచుమించు అన్ని రాజకీయ పార్టీలు ఎగురుతున్నా యి. ప్రజలకు మంచిచేస్తే వాళ్లే ఓట్లు వేస్తారు. ప్రధాని నరేంద్ర మోదీ గొప్పలు చెప్పుకుంటున్నారు. నైతిక విలువలు, ఆదర్శాలు స్వచ్ఛభారత్, అచ్ఛేదిన్ అని... కానీ ఆయన ఎంపీలు తలలకు వెల లు కడుతున్నారు. ఈ తల తీస్తే కోటి, ఈ తల నరికితే పదకొండు లక్షలు అంటూ తలలకు వెలలు కడుతున్నా మోదీ వారి గురించి ప్రస్తావించరు. హిందూధర్మం పేరుతో దేశానికి కళంకం ఆపాదిన్తున్న వారంతా నాయకులేననేది నిర్వివాదాంశం. ఒక విచిత్రమైన, విషాదకర మైన పరిస్థితిలో దేశం ఉంది. రెండు విష యాలు వాస్తవం. దేశంలోని రాజకీయ పక్షాలు భయంలో ఉన్నాయి. రెండు దేశం లోనే ప్రజలు - రాజకీయ పక్షాలకు మధ్య దూరం పెరిగింది. దేశంలోని కొన్ని రాజ కీయ పార్టీలకు ఒక లక్ష్యం అంటూ లేదు, ఒక దారీ లేదు. అధికార దాహం, పదవీ దాహం తపప మరో అంశం గురించి మాట్లాడడం లేదు. వీటికొరకు మీరు ఏమైనా చేయ గలరు. పార్టీలు ఫిరాయించగలరు. రాజ్యాంగాన్ని దుర్వినియోగం చేయగలరు. కోటీశ్వరుల మేలు కొరకు చట్టాలు చెయ్యగలరు. రైతుల భూములు లాక్కోగలరు. ఇప్పుడొక 'షో' కాలం ప్రారంభమై నది. 31, 33, 39 శాతం ఓట్లతో అధికారం. ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపమే తమకు అధికారాన్ని ప్టకొచ్చి ఇస్తుందనేది రాజకీయపార్టీల ధీమా. ఇది ప్రజాభిప్రాయాన్ని తుంగలో తొక్కడమే! ప్రజలచే ఎన్నుకోబడిన వారు కనీస విలువలు పట్టించుకోవడం లేదు. ప్రజాస్వామ్యానికి విలువ నీయడం లేదు. పార్టీ సిద్ధాంతాలు నచ్చినప్పుడు, పార్టీ తీరు మింగుడు పట్టనప్పుడు, నాయకత్వ ధోరణి గుండెలు నిండినప్పుడు పార్టీ వీడితే తప్పు కాదు. ఫిరాయింపుల నిరోధక చట్టం కూడా ఉంది. రాజ్యాంగ రూపకల్పన తరువాత వచ్చిన చట్టాలను తుంగలో తొక్కి ప్రవర్తిస్తున్న నేతల గురించి ఎంత తక్కువ ప్రస్తావిస్తే అంత మంచిది. దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో ఇటువంటి దుర్మార్గాలు, వంచన భారత రాజకీయాలతో దేశం పారిపోయిందని ప్రజలు ఆవేదన చెందిన విషయం విదితమే. గొప్ప దేశభక్తులం, నీతి మంతు లమని చెప్పుకునే బీజేపీ ఎంతో నీతిమాటలు చెప్పింది. ధర్మప న్నాలు వల్లించింది. ప్రధాని నరేంద్ర మోడీ కూడా అన్నారు. చట్టాల్లోని లొసుగులను ఆస రాగా చేసుకుని రాజ్యాంగానికి కళంకం తెచ్చేచర్యలెన్నో చేపడుతున్నారు. ఇంకా సంవత్సరం ఉన్నా ఇప్పుడే రాజకీయ పార్టీలు ఎన్నికలకు శంఖారావం ఊదుతున్నాయి. సులభంగా మళ్లీ అధికారంలోకి వస్తారనే నమ్మకం ఎవరికీ లేదు. జీఎస్టీ, పెద్దనోట్లు రద్దు కారణంగా ప్రజలు పడిన, పడుతున్న బాధలు కేంద్రప్రభుత్వానికి కనిపిం చడం లేదు. ప్రజాసమస్యలు గాలి కొదిలేసి, ప్రస్తావనార్హత లేని అంశాలను తెరపైకి తేవడం ద్వారా తామే అసలైన జాతీయవాదులమని, తమను మించిన దేశభక్తులు లేరని ప్రచారం చేసుకుంటున్నారు. ఎవరు ఏమి తినాలో వారే నిర్ణయిస్తారు. బాలికలపై అత్యాచారాలకు పాల్పడేవారి తరపున ఉద్యమాలు చేస్తారు; ఊరేగింపులు తీస్తారు.

# ప్రియాంక చేతికి కాంగ్రెస్ పగ్గాలు ?



కాంగ్రెస్ పార్టీలో సంచలనం నమోదు కానుందా? ఆ పార్టీలో ఇప్పటి వరకు ఉన్న యువరాజు రాహుల్ కు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరుగుతున్నాయా? అంటే .. తాజా రాజకీ య పరిణామాలు, కర్ణాటక ఎన్నికల ఫలితాలు ఔననే అంటున్నాయి. రాజకీయాల్లోకి ఏ టైంలో అడుగు పెట్టాడో కానీ, రాహుల్ గాంధీ అన్ని విధాలా ఫెయిల్ అవుతున్నాడు. అటు పార్లమెంటులో ప్రధాని నరేంద్ర మోడీ సహా విపక్షాలను ఇరుకున పెట్టేలా ఆయన ఏమీ చేయలేకపోయాడు. ఇక, రాష్ట్రాల్లో కాంగ్రెస్‌ను కాపాడుకోవడంలోనూ ఆయన సక్సెస్ కాలేక పోయాడు. ఇక, ఏపీ, తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాల్లోనూ బలంగా పుంజుకునేందుకు అవసరమైన అవకాశాన్ని కూడా ఆయన ఇవ్వలేక పోతున్నాడు. ఒకప్పుడు దేశాన్ని శాసించిన కాంగ్రెస్ ఇప్పుడు కేవలం మూడు రాష్ట్రాలకే అది కూడా మిజోరం వంటి అతి చిన్న ఈశాన్య రాష్ట్రానికే పరిమితం అయ్యే పరిస్థితులు వచ్చాయి. అతి పెద్ద రాష్ట్రాల్లో పొలిటికల్ అజెండాలు లేకపోవడం, సరైన సమ యంలో సరైన విధంగా స్పందించకపోవడం వంటివి పార్టీని అప్రతిష్ట పాలు చేస్తున్నాయి. అతి పెద్దరాష్ట్రం కర్ణాటకలో అధికారం నిలబెట్టుకునే విషయంలో ప్రదర్శించిన అతిశయం.. పార్టీని నడిరోడ్డులో నిలబెట్టింది. ప్రధానంగా బీజేపీ సారథి అమిత్ షా, ప్రధాని నరేంద్ర మోడీ ద్వయం వేస్తున్నపాచికలకు రాహుల్ బొక్కబోర్లా పడిపోతున్నారు. కాంగ్రెస్‌తో కలిసి వస్తే.. జేడీఎస్ రాష్ట్ర చీఫ్ కుమారస్వామికి ముఖ్యమంత్రి పదవి ఇస్తామని ఆఫర్ చేయాల ని ప్రియాంక.. రాహుల్ గాంధీకి చెప్పారని సమాచారం. దీంతో వెంటనే రాహుల్.. చక చకా పావులు కదిపాడు. దీంతో అప్పటి వరకు ఎన్నో ఆశలతో ఉన్న బీజేపీ నాయకులకు కళ్లలో నీళ్లు కూడా మిగలలేదట! ప్రస్తుతం గవర్నర్ కరుణిస్తే.. కాంగ్రెస్, జేడీఎస్‌ల పొత్తుతో ప్రభుత్వం ఏర్పాటయ్యే అవకాశం కనిపిస్తోంది. ఇలా కాంగ్రెస్‌కు అన్నీతానై గత నాలుగేళ్లుగా ప్రియాంక చక్రం తిప్పుతున్నట్టు తెలుస్తోంది. ప్రధానంగా సోనియా, రాహుల్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లోనూ ప్రియాంకే అక్కడి ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నారు. ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో ఆమె కనుక కాంగ్రెస్‌లోకి వచ్చి.. నిలబడితేనే తప్ప మోడీని నిలువరించే ఛాన్స్ ఉండదని అంటున్నారు కాంగ్రెస్‌లోని సీనియర్లు. వారిని నిలువరించే ప్రయత్నం కానీ, వారికి ధీటుగా వ్యూహ ప్రతివ్యూహాలు సిద్ధం చేయడం కానీ.. ఆయన చేయలేక పోతున్నారు. మరో ఏడాదిలోనే ఉన్న సార్వత్రిక ఎన్నికలను ఎదుర్కోవడం కాంగ్రెస్‌కు అంత ఈజీకాదు. ఈ నేపథ్యం లో కాంగ్రెస్‌లో వ్యూహ రచన చేయడంతోపాటు ప్రజలను ఆకట్టుకునేందుకు పాశుపతాస్త్రం కాంగ్రెస్‌కు అత్యంత అవ సరం. ఆది నుంచి నేతల చూపు సోనియా కుమార్తె ప్రియాంకపై ఉంది. ఆమెలో ఇందిర పోలికలు ఉండడం, వాక్చాతుర్యంతో మాట్లాడడం వంటివి ప్రజలకు పార్టీని తిరిగి చేరువ చేస్తుందని అంటున్నారు. ఇక, తాజాగా కర్ణాటకలో నిన్న వచ్చిన ఫలితాల నేపథ్యంలో మధ్యాహ్నం భోజనం సమయంలో రాహుల్, సోనియా, ప్రియాంకలు కలిసినప్పుడు ప్రియాంకే చొరవ తీసుకుని కర్ణాటకపై పెదవి విప్పిందట. కర్ణాటకలో మనం(కాంగ్రెస్) జేడీఎస్‌తో పొత్తుకు సిద్ధమైతే.. ప్రధాని మోడీని నిలువరించినట్టే అవుతుందని ఆమె ఐడియా ఇచ్చిందని తెలుస్తోంది. మరి ఇదే జరిగితే. భారత రాజకీయాల్లో మరో ఇందిర శకం ప్రారంభమైనట్టే!

# పెట్రో వాత తప్పదా....



పెట్రోల్, డీజిల్ ధరలు లీటర్‌కు మరో రూ.4 నుంచి 5 వరకు పెరిగే వీలుందన్న సంకేతాలు వస్తున్నాయి. దీంతో సామాన్యుడి జేబుకు పెట్రో మంటల సెగ గట్టిగానే తగలనుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు అంతకంతకూ పెరుగుతున్నా.. కేవలం కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల కారణంగానే ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ సంస్థలు ధరల జోలికి వెళ్ల లేదు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు దూసుకుపోతున్నాయి. గురువారం బ్యారెల్ బ్రెంట్ ఆయిల్ ధర 80 డాలర్లను అధిగమించింది. 2014 నవంబర్ నుంచి చూస్తే ఇదే తొలిసారి. ఇరాన్ న్యూక్లియర్ డీల్ నుంచి అమెరికాను తప్పించేందుకు ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయం, వెనిజులాలో చమురు ఉత్పత్తి పడిపోవడం, ఒపెక్ దేశాలు చమురు ఉత్పత్తిని తగ్గించుకోవడం వంటి అంశాలు గ్లోబల్ క్రూడాయిల్ మార్కెట్‌ను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నట్లు ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ తెలిపింది. జూలైలో డెలివరీ కోసం బ్రెంట్ నార్త్ సీ క్రూడ్ ధర బ్యారెల్‌కు 80.18కి చేరినట్లు వివరించింది. మరోవైపు ఈ ప్రభావం భారత్‌సహా ప్రపంచ చమురు దిగుమతి దేశాలపై పెద్ద ఎత్తున కనిపిస్తున్నది. 19 రోజులపాటు విరామం ఇచ్చిన కంపెనీలు.. ఇప్పుడు ఎడాపెడా బాదేస్తున్నాయి. రోజుకింత పెంచుతూ నష్టాలను భర్తీ చేసుకుంటున్నాయి. సోమవారం నుంచి మొదలైన పెట్రో వాతలు అప్రతిహతంగా కొనసాగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలోనే గురువారం ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర మరో 22 పైసలు ఎగిసి రూ.75.32ను తాకగా, డీజిల్ ధర కూడా 22 పైసలు ఎగబాకి మునుపెన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో రూ.66.79ని చేరింది. ఈ నాలుగు రోజుల్లో పెట్రోల్ 69 పైసలు, డీజిల్ 86 పైసలు చొప్పున పెరిగాయి. ఇక హైదరాబాద్‌లో లీటర్ పెట్రోల్ 23 పైసలు పెరిగి రూ.79.78కి, డీజిల్ 24 పైసలు అందుకుని రూ.72.60కి చేరాయి. ఈ నేపథ్యంలో రాబోయే రోజుల్లో లీటర్ పెట్రోల్ ధర రూ.4-4.55, డీజిల్ ధర రూ.3.5-4 మేర ఎగబాకడం ఖాయమంటున్నాయి పలు బ్రోకరేజ్ సంస్థలు. కర్ణాటక ఎన్నికల దృష్ట్యా గత నెల 24 నుంచి ఈ నెల 13 వరకు పెట్రోల్, డీజిల్ ధరలను చమురు సంస్థలు పెంచలేదు. ఇదే వ్యవధిలో బ్యారెల్ పెట్రోల్ అంతర్జాతీయ ప్రామాణిక రేటు 78.84 డాలర్ల నుంచి 82.98 డాలర్లకు, డీజిల్ 84.68 డాలర్ల నుంచి 88.93 డాలర్లకు ఎగిసింది. దీంతో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐవోసీ), హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్), భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్) సంస్థలకు సుమారు 500 కోట్ల నష్టం వాటిల్లిందని అంచనా. మరోవైపు డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ పడిపోతుండటం కూడా పెట్రో ధరల పెంపునకు దారితీస్తున్నది. ప్రస్తుతం దేశీయ ఇంధన అవసరాల్లో 80 శాతం దిగుమతుల ద్వారానే తీరుతున్న విషయం తెలిసిందే. రూపాయి విలువ పతనం దిగుమతులను భారం చేస్తుండగా, ఈ భారాన్ని వినియోగదారులపైనే చమురు సంస్థలు మోపుతున్నాయి. ఫలితంగా మున్ముందు ధరల భారం తీవ్రతరం కాకతప్పదని కొటక్ ఇనిస్టిట్యూషనల్ ఈక్విటీస్, ఐసీఐసీఐ సెక్యూరిటీస్‌లు చెబుతున్నాయి.

ద్రవ్యోల్బణం పైపైకే: ఇరాన్ న్యూక్లియర్ డీల్ నుంచి అమెరికాను తప్పించేందుకు ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయం, వెనిజులాలో చమురు ఉత్పత్తి పడిపోవడం, ఒపెక్ దేశాలు చమురు ఉత్పత్తిని తగ్గించుకోవడం వంటి అంశాలు గ్లోబల్ క్రూడాయిల్ మార్కెట్‌ను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నట్లు ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ తెలిపింది. జూలైలో డెలివరీ కోసం బ్రెంట్ నార్త్ సీ క్రూడ్ ధర బ్యారెల్‌కు 80.18కి చేరినట్లు వివరించింది. మరోవైపు ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ సంస్థల వరుస ధరల పెంపు నిర్ణయంతో సామాన్యులపై పెను భారం పడుతున్నది. రవాణా చార్జీలు, ముఖ్యంగా ద్రవ్యోల్బణాలకు దారితీసే ప్రమాదం కనిపిస్తున్నది. ఈ ప్రభావం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ద్రవ్యసమీక్షపైనా ఉంటుందని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ధరాఘాతాన్ని అదుపులో పెట్టేందుకు వడ్డీరేట్లను పెంచితే.. వ్యాపార, పారిశ్రామిక రంగాలకు నగదు లభ్యత కష్టమవుతుందని అంటున్నారు. పేద, మధ్యతరగతి ప్రజల జీవన వ్యయం కూడా అధిక ఇంధన ధరలతో ప్రభావితం అవుతుందన్న ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు.

# నీటి వాడకాలపై తేలని లెక్కలు

టెలీమెట్రీ’ పరికరాల ఏర్పాటులో జరుగుతున్న జాప్యంపై ఇటు తెలంగాణ ప్రభుత్వం, అటు కృష్ణా నది నిర్వహణ బోర్డు అసంతృప్తి ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. గతేడాది ‘వాటర్ ఇయర్’కల్లా ఈ పరికరాలను అమర్చాలని కేంద్ర జలవనరులశాఖ, అపెక్స్ కౌన్సిల్ సమావేశాల్లో నిర్ణయం జరిగినప్పటికీ ఆ ప్రకారం ఇప్పటికీ ఈ వ్యవస్థ పూర్తిస్థాయిలో అమల్లోకి రాకపోవడంపై కేంద్రానికి, కృష్ణా బోర్డుకు తెలంగాణ ఫిర్యాదు చేసింది. మే నెలాఖరు వరకు రెండు రాష్ట్రాలూ ఏ మేరకు నీటిని వియోగించుకోవాలో కృష్ణా బోర్డు సమావేశంలో స్పష్టమైన నిర్ణయం జరిగినప్పటికీ ఆంధ్రప్రదేశ్ ప్రభు త్వం తాగునీటి కోసం ఇంకా డిమాండ్ చేయనున్నట్లు తెలిసింది. నాగార్జునసాగర్‌లో ఇప్పుడు ఉన్న నీటిలో కొంతైనా వాడుకోవాలన్న ఉద్దేశంతో ఆ ప్రభుత్వం ఉంది. ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన నీటి కంటే ఎక్కువే వినియోగించుకుంది. కానీ తెలంగాణ వాటా మాత్రం వినియోగించుకోవాల్సి ఉంది. హైదరాబాద్ తాగునీటి కోసం ఎఎంఆర్‌పి పథకం ద్వారా తీసుకోవాల్సిన నీరు నాగార్జునసాగర్ జలాశయంలో ఉంది. మే నెలాఖరు వరకు 510 అడుగుల నీటిమట్టాన్ని నిర్వహించాలని గతంలో నిర్ణయించినా, అంత కంటే దిగువకు వెళ్లడానికి తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకంగా ఉంది. కనీస నీటిమట్టం నిర్వహించి, తాగునీటి అవసరాలు తీర్చుకోవాలన్నది తెలంగాణ ప్రభుత్వ యోచన. అయితే ఆంధ్రాకు నీరివ్వడానికి 510 అడుగుల కంటే లోతులకు వెళితే ఇబ్బందని, గతంలో శ్రీశైలం నుంచి 1 టిఎంసి నీళ్లు వదలమంటే, వదలకుండా ఒకటిన్నర నెలలు ఇబ్బంది పెట్టిన వైనాన్ని తెలంగాణవాదులు ప్రస్తావిస్తున్నారు. ఈ అంశంపై సమీక్ష జరిపి మళ్ళీ నిర్ణయం తీసుకోడానికి మే నెలాఖరులో కృష్ణాబోర్డు పూర్తిస్థాయి సమావేశం ఏర్పాటు చేసే అవకాశం ఉంది. నెలాఖరులో వీలున్న సమయాన్ని చెప్పాలని ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలకు, ఇరిగేషన్ శాఖలకు బోర్డు సమాచారాన్ని చేరవేసింది. రెండు రాష్ట్రాలకూ ఒక అంగీకారం కుదిరితే నెలాఖరులో సమావేశం ఉంటుంది. లేదా కొత్త ‘వాటర్ ఇయర్’ ప్రారంభమైన తర్వాత జూన్ రెండో వారంలో సమావేశం ఉండే అవకాశం ఉంది. ఈ సమావేశంలో టెలీమెట్రీ వ్యవస్థలోని తొలి, రెండవ, మూడవ దశల స్థితి, బచావత్ అవార్డు మేరకు 20 శాతం తాగునీటినే పరిగణనలోకి తీసుకోవడం, పోతిరెడ్డిపాడు నుంచి ఎక్కువగా మళ్లించిన నీరు, సాగర్ ఎడమ కాలువలో నష్టాలు, టెలీమెట్రీ క్యాలిబరేషన్, వర్కింగ్ మాన్యువల్, వచ్చే సంవత్సరంలో నీటి వాటాల ఖరారు, ఇప్పటివరకు వినియోగించిన నీటి లెక్కలు, బోర్డుకు అదనపు అధికారులు, అదనపు అధికారాలు తదితర అంశాలపై కూడా చర్చించేలా రాష్ట్ర ప్రభుత్వాలకు బోర్డు సమాచారం చేరవేసినట్లు తెలిసింది. కేంద్ర జలవనరుల శాఖ, అపెక్స్ కౌన్సిల్ నిర్ణయం మేరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఎంపిక చేసిన పాయింట్లలో టెలిమెట్రీ పరికరాలను నెలకొల్పినప్పటికీ వాటిలోని డాటా సరిగ్గా లేకపోవడం, తెలంగాణ ఫిర్యాదు మేరకు ఆంధ్రప్రదేశ్‌లో అదనపు టెలిమెట్రీ పరికరాలను నెలకల్పడానికి కొత్త పాయింట్లను ఖరారు



చేయడంలో ఆ రాష్ట్రం చేస్తున్న జాప్యం, ఆ రాష్ట్ర నీటి వినియోగం లెక్కల్లో వస్తున్న తేడాలు తదితరాలపై గత కొంతకాలంగా కృష్ణాబోర్డులో పరిశీలన జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్ అదనపు నీటి వినియోగంపైనా, టెలిమెట్రీ పరికరాల తప్పుడు లెక్కలపైనా తెలంగాణ ప్రభుత్వం కృష్ణాబోర్డునే వేలెత్తి చూపుతోంది. పోతిరెడ్డిపాడు వద్ద ఉన్న ఏర్పాటు చేసిన టెలిమెట్రీ పరికరాల్లోని లోపాలను, మర్మాన్ని తేల్చడానికి రెండు రాష్ట్రాల సంయుక్త టీంలు సర్వేను ఇప్పటికే మొదలుపెట్టాయి. మరో పది, పదిహేను రోజుల్లో సర్వే ఫలితాలు వస్తాయి. దీంతో శ్రీశైలం రిజర్వాయర్లో నీటిమట్టం, పోతిరెడ్డిపాడు గేజ్‌లు చూపే మట్టాల్లో తేడాలు ఉంటే స్పష్టంగా బయటపడుతాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# సప్తముఖుడిగా ఖైరాతాబాద్ గణపతి



భక్త జన కోటికి కొంగు బంగారమై విరాజిల్లుతున్న ఖైర తాబాద్ గణేశుడు మరో సారి దర్శన మిచ్చేందుకు సిద్ధమవుతున్నాడు. గత ఏడాది చండి కుమార అనంత మహాగణ పతికి దర్శనమిచ్చిన గణేశుడు ఈ ఏడాది సప్తముఖుడిగా నేత్రానందం కలిగించనున్నాడు. మహాగణపతి విగ్రహం ఆంకురార్పణగా ఈ నెల 25వ తేదీ సాయంత్రం 6.45గంటలకు కర్ర పూజ నిర్వహించేందుకు ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ కమిటీ ఏర్పాట్లు చేస్తున్నది. ప్రపంచ వ్యాప్తంగా కీర్తి గడించిన ఖైర తాబాద్ గణేశుడిని ప్రతిఏటా భారతదేశంలోని 29 రాష్ట్రాలతో పాటు విదే శాలకు చెందిన భక్తులు వచ్చి స్వామి వారిని దర్శించుకొని తమ మొక్కులు తీర్చుకుంటారు. వరంగల్ జిల్లాలో వన దేవతలు మేడారం సమ్మక్క-సారా లమ్మల జాతర తర్వాత అత్యంత మంది భక్తులు ఖైరతాబాద్ గణేశుడిని ఆరాధి స్తారు. నిండైనా రూపాన్ని దర్శించుకునేందుకు భక్తులు లక్షలాదిగా వస్తుం టారు. ఈ ఏడాది సెప్టెంబర్ 13న వినాయక చవితికి వారంరోజుల ముం దే విగ్రహాన్ని సిద్ధం చేస్తామని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. 2014లో అరవై అడుగుల గణేశుడి విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ఉత్సవ కమిటీ తర్వాతి సంవత్సరం నుంచి ఒక్కో అడుగు తగ్గి స్తామని చెప్పినా భక్తుల కోర్కె మేరకు 60 అడుగుల ఎత్తులో ఏర్పాటు చేస్తూ వస్తున్నది. ఈ ఏడాది కూడా అదే స్థాయిలో ఏర్పాటు చేస్తామని ఉత్సవ కమిటీ స్పష్టం చేసింది. గత ఏడాది చం డీ కుమార అనంత మహాగణపతిగా దర్శనమిచ్చిన గణపతి ఈ ఏడాది సప్త ముఖుడిగా దర్శనమిస్తాడని చెబుతున్నా రు. సంవత్సరం వినాయక చవితి రోజున ఖైరతాబాద్ గణేశుడిని దర్శించుకు నేందుకు వచ్చిన రాష్ట్ర గవర్నర్ ఈఎస్ ఎల్ నరసింహన్ తర్వాత సంవత్సరం మట్టి వినాయకుడిని ఏర్పాటు చేయా లని కోరగా.. అందుకు ఉత్సవ కమిటీ సభ్యులు అంగీకారం తెలిపారు. ఆయన కు హామీ సైతం ఇచ్చారు. అయితే ఈసారి మట్టి వినాయకుడు ఏర్పాటు చేసే అవకాశాలు కనిపించడం లేదు. 63 సంవత్సరాలుగా వస్తున్న పరంప రను కొనసాగించేందుకు ఉత్సవ కమిటీ మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తున్నది.

# పచ్చదనంతోనే పర్యావరణ పరిరక్షణ



దశాబ్దకాలంగా ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగిపోతు న్నాయి. భూతాపం కూడా తీవ్రమైంది. ఫలితంగా జీవరాశిపై దుష్ప్రభావాలు పడుతున్నాయి. ఈ సమస్యలను అధిగమించాలంటే మొక్కలు పెంచడం, చెట్లను కాపాడుకోవడం ఒక్కటే మార్గం. ఈ విషయం తెలిసీ కొందరు డబ్బు కోసం ప్రకృతిని ధ్వంసం చేస్తున్నారు. అటవీ ప్రాంతంలోని చెట్లను నరికేస్తూ అందినకాడికి దండుకుంటున్నారు. జగిత్యాల జిల్లాలోని పలుచోట్ల వృక్షాల ను కొందరు ఇలాగే ధ్వంసం చేస్తున్నట్లు స్థానికులు వాపోతున్నారు. కొంతకాలంగా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవు తున్నా దుండగుల్లో మార్పు ఉండ ׳ం లేదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. జగి త్యాల జిల్లాకే ఈ దందా పరిమితం కాలేదు. ఉమ్మడి జిల్లా అంతటా కొందరు చెట్లు నరికేస్తూ సొమ్ము చేసు కుంటున్నారని స్థానికులు స్పష్టంచేస్తు న్నారు. అటవీ సిబ్బంది ఉదాసీన, బాధ్యులపై కఠిన చర్యలు లేకపోవడం తో ఈ దందా యథేచ్ఛగా సాగిపోతోం దని అంటున్నారు. ఉమ్మడి జిల్లాలో అడవుల విస్తీర్ణం 2,50,410 హెక్టార్లు. అయితే ఇందులో కనీసం 25 శాతం వరకు చెట్లులేని అటవీభూమి ఉందని సమచారం. అడవుల్లో చెట్లు భారీగా నరికివేతకు గురవుతుండటంతో స్థాని కంగా పర్యావరణం ప్రభావితమవు తోంది. కేవలం సారంగాపూర్ మండ లంలోనే నాలుగు వేల ఎకరాల అటవీ భూమిలో చెట్లను నరికి ఆక్రమించు కున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. 2010 సంవత్సరం నుంచి ఆటోమెటిక్ వెదర్ స్టేషన్లలో నమోదు చేసిన గణాంకాలను పరిశీలిస్తే రాష్ట్రంలోని తొలి పదింటిలో మొదటి ఆరు స్థానాలు ఉమ్మడి జిల్లాలోనివే. అప్పుడే జిల్లాలో విస్తృతస్థాయిలో పచ్చదనం పరచుకునే చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ వచ్చింది. అయితే కాసుల కోసం పలువురు అక్రమార్కులు అటవీ ప్రాం తాల్లో విధ్వంసం కొనసాగిస్తున్నారు. ఫలితంగా భారీ వృక్షాలు కనుమరు గవుతున్న దుస్థితి. ఉమ్మడి జిల్లాలో దాదాపుగా 3 లక్షల వరకు వాహనాలుం డగా ప్రతినెలలోనూ వందలసంఖ్యలో నూతన వాహనాలు వీటికి జతవుతు న్నాయి. వాహనాల నుంచి వచ్చే కార్బన్ మోనాక్సైడ్‌ను చెట్లు చాలావరకు తగ్గి స్తాయి. కానీ చెట్లు లేనందున సూర్యుడి నుంచి వచ్చే కిరణాలు నేలనుతాకి కర్బన ఉద్గారాలతో మిళితమై భూమిపై విపరీతమైన వేడికి కారణమవుతోంది. అధిక ఉష్ణోగ్రతలతో సగటు వర్షపాతం కూడా తగ్గుతోంది. దీంతో పంటలసా గుపై ప్రతికూల ప్రభావం పడుతోంది. దిగుబడులు తగ్గిపోవడంతో ఆహారకొ రత సమస్య తలెత్తుతోంది. మరోవైపు బోర్లను అధికంగా వేస్తున్నందున నేల పైపొరల్లోని నీరు అడుగుకు వెళ్లి నేల త్వరగా వేడెక్కుతోంది. అడవుల విధ్వంసం వల్ల పర్యావరణంపై దుష్ప్రభా వాలు అధికంగా ఉంటున్నాయి. అందు కే అటవీ ప్రాంతాన్ని ధ్వంసం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అంతా కోరుతున్నారు.

# ప్రముఖ రచయిత్రి యద్దనపూడి సులోచనరాణి కన్నుమూత




సుప్రసిద్ధ రచయిత్రి యద్దనపూడి సులోచనారాణి గుండెపోటుతో మృతి చెందారు. కాలిఫోర్నియాలోని ఒక ఆసుపత్రిలో సులోచనారాణి మృతి చెందారు. యద్దనపూడి సులోచనారాణి అనేక నవలలు రాశారు. వాటి ఆధారంగా పలు సినిమాలు నిర్మించారు.ఈ విషయాన్ని ఆమె కుమార్తె శైలజ కుటుంబసభ్యులు ధృవీకరించారని సమాచారం. తెలుగులో పలు ప్రఖ్యాతిగాంచిన నవలలు ఆమె రాశారు. మధ్యతరగతి జీవితాల గురించి ఆమె అనేక విషయాలను తన నవలల్లో ప్రస్తా వించేవారు. 1970 దశకంలో యుద్దనపూడి సులోచనరాణి రాసిన నవలలు తెలుగు సాహి తీరంగంలో ఒక ప్రభంనాన్ని సృష్టించాయి. కృష్ణాజిల్లా మొవ్వ మండలంలోని కాజా గ్రా మంలో యుద్దనపూడి సులోచనరాణి1940లో జన్మించారు. తన చుట్టూ వున్న జీవితాలను కథా వస్తువులుగా తీసుకొని ఆమె రచనలు చేశారు. . తర్వాత కాల్పనిక జగత్తుకు అను గుణంగా, మారుతున్న ప్రజల జీవన విధానాల్లో వచ్చిన మార్పులను బట్టి పాత్రలను సృష్టించా చారు. భార్యాభర్తల మధ్య ప్రేమలు, కుటుంబ సంబంధాలు, స్త్రీల విషయానికి వస్తే మధ్య తరగతి అమ్మాయిల వ్యక్తిత్వం, ఆత్మ విశ్వాసం, హుందాతనం, మాటకారితనం కనిపిస్తాయి. ఆగమనం, ఆరాధన, ఆత్మీయులు, అభిజాత, అభిజాతం, ఆశల శిఖరాలు, అమరహృదయం, మౌన తరంగాలు, దాంపత్యవనం, ప్రేమ, వెన్నెల్లో మల్లిక, కలల కౌగిలి, గిరిజా కళ్యాణం ఇలా సుమారు 40 నవలల వరకూ రాశారు. యద్దనపూడి సులోచనారాణి తొలిసారిగా చదు వుకున్న అమ్మాయిలు చిత్రం ద్వారా సినీ ప్ర పంచంలోకి అడుగుపెట్టారు. 1965లో మను షులు – మమతలు సినిమాకు కథను అందిం చారు. తర్వాత వీరు రాసిన మీనా, జీవన తరంగాలు, సెక్రటరీ, రాధాకృష్ణ, అగ్నిపూలు, ఛండీప్రియ, ప్రేమలేఖలు, విచిత్రబంధం, బం గారుకలం లాంటి నవలలు చలనచిత్రాలుగా వచ్చాయి. అయితే సెక్రటరీ మాత్రం ఓ లెజెండ్ గా మిగిలిపోయింది. ఆ రోజుల్లో ప్రతి యువ కుడు ఓ రాజశేఖరంలా ప్రతి యువతీ ఆత్మాభి మానం గల జయంతిలా ఉండాలనుకునే వా రు. మీనా నవల పత్రికలో ధారావాహికగా వచ్చింది. పేరును పాఠకులే నిర్ణయించారు. చివరకు మీనా నవలను 1973లో విజయ నిర్మల దర్శకత్వం వహించి సినిమాగా తీసారు.

# తెలంగాణలో 61 కాలేజీల్లో నోటిఫికేషన్

:ప్రభుత్వ జూని యర్ కళాశాలల మాట అటు ఉంచితే ప్రైవేటు కళాశాలు ఇప్పటికే తెర వెనుక అడ్మిషన్లు నిర్వహించాయి. రాష్ట్రంలోని మొత్తం1692 ప్రైవేటు జూనియర్ కాలే జీల్లో ప్రవేశాలు నిర్వహించేందుకు ఆ యా కాలేజీల యాజమాన్యాలు పోటీ పడుతున్నాయి. అయితే వీటిల్లో దాదాపు 640 కాలేజీలకు ఇంటర్ బోర్డు గుర్తింపు లేదు. రాష్ట్రంలో మొత్తం 1692 ప్రైవేటు జూనియర్ కాలేజీ లు అనుమతి కోసం ఇంటర్ బోర్డుకు దరఖాస్తు చేసుకు న్నా యి. వీటిలో 1057 కాలేజీలకు ఇంటర్ బోర్డు ఇప్పటి వరకు అనుమతి ఇచ్చిం ది. సరైన సౌకర్యాలు లేవని పేర్కొంటూ 61 కాలేజీలకు అనుమతి నిరాకరించిం ది. అవసరమైన గుర్తింపు పత్రాలు సమ ర్పించకపోవడంతో మరో 373 కాలేజీల దరఖాస్తులను బోర్డు వెనక్కి పంపిం చింది. ఇవీగాక, 103 కాలేజీల దరఖా స్తులు ఇంటర్ బోర్డులో, మరో 98 కాలేజీల దరఖాస్తులు జిల్లాల్లోని కార్యా లయాల్లో ప్రాసెస్‌లో ఉన్నాయని బోర్డు వర్గాలు చెబుతున్నాయి.వాస్తవంగా ఈ దరఖాస్తులన్నింటినీ ఈనెల 20 నాటికి పరిష్కరించాలి. కానీ వీటిపై ఇంటర్ బోర్డు తుది నిర్ణయం తీసుకోలేదు. అ యినప్పటికీ ఆయా కాలేజీలు ప్రవేశ ప్రక్రియను ముమ్మరం చేశాయి. అయితే గుర్తింపు లేని కళాశాలల్లో చేరి భవిష్య త్తును ప్రశ్నార్థకం చేసుకోవద్దంటూ విద్యార్థులను ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు హెచ్చరిస్తున్నారు. దాదా పు 538 కాలేజీలకు పైగా ప్రైవే టు జూనియర్ కాలేజీలు హాస్టల్స్‌తో కలిపి నడుస్తున్నాయి. అయితే ఇప్పటివర కు 13 కాలేజీలు మాత్రమే హాస్టల్స్ నిర్వహ ణకు దరఖాస్తు చేసుకున్నాయి. మిగిలి న 525 కాలేజీలూ దరఖాస్తు చేసుకో లేదు. అయితే ఇంటర్ కాలేజీలతో పా టు హాస్టల్స్‌కు అనుమతి తీసుకోవాలని ఇంటర్ బోర్డు ఆదేశించింది. హాస్టల్స్ అనుమతితో ఇంటర్ బోర్డుకు సంబం ధం లేదంటూ పలు కాలేజీలు కోర్టును ఆశ్రయించాయి. ఈ వ్యవహారంపై ఇంకా కోర్టు నుంచి ఎలాంటి ఆదేశాలు అందలేదు. ఇంటర్ బోర్డు మాత్రం కాలేజీ హాస్టల్స్‌ను నియంత్రించే అధికా రం ఇంటర్ బోర్డుకు ఉందని చెబు తోంది. డబ్బు చేతులు మారుతుందని ఆరోపణలు ఉన్నాయి. దీంతో చాలా ప్రైవేటు కళాశాలలు గుర్తింపు పొందే బోర్డు ఒక్కో కాలేజీకి అనుబంధ గుర్తింపు ఇవ్వాలంటే.. రూ.లక్షల్లో ము ట్టజెప్పాల్సి వస్తుందని ప్రైవేటు కళాశా లల యాజమాన్యాలు ఆరోపిస్తున్నాయి.

# కుంగుతున్న చెరువుల కట్టలు



కొత్త చెరువుల తవ్వకానికి, ఉన్న చెరువుల పునరుద్ధ రణకు తెలంగాణ సర్కార్ ప్రాధాన్య తనిస్తోంది. రూ.కోట్ల మేర నిధులు సైతం వెచ్చిస్తోంది. జలవనరుల పరిర క్షణలో భాగంగానే ప్రభుత్వం ఈ కార్య క్రమానికి పెద్దపీట వేసింది. అయితే క్షేత్రస్థాయిలో సిబ్బంది ఉదాసీనత కార ణంగా కొంత ఇబ్బందులు ఏర్పడుతు న్నాయి. ఖమ్మం జిల్లాలో అయితే పలు చెరువుల కట్టలు ధ్వంసమవడంతో పా టూ రూపుకోల్పోతున్న దుస్థితి నెల కొంది. మిషన్ కాకతీయ పథకం కింద అధికారులు చేపట్టిన మరమ్మతు పనులు పూర్తయిన ఏడాదిలోనే లోపాలు కనిపి స్తున్నాయని స్థానికులు అంటున్నారు. అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్లే పనులు నాసిరకంగా సాగాయని మండి పడుతున్నారు. మొదటి, రెండు దశల్లో చేపట్టిన చెరువుల మరమ్మతుల్లో నాణ్యత సరిగా లేదని అంటున్నారు. ఇదిలాఉంటే పలు చెరువు కట్టలు నెర్రలుబారడం, తూముల గేట్లు ఊడిపోవడం, అలుగు పనులు అంతంత మాత్రమే కనిపిస్తున్నా యి. మూడో విడత పనులు పూర్తికాక పోవడం, నాలుగో విడత పనులు ప్రా రంభం కావడం ఆ దశలలోని లోపాలు పూర్తిస్థాయిలో బయటకు రాలేదని సమాచారం. చెరువుల మరమ్మతుల్లో భా గంగా అధికారులు తూములను ఆధునీకీకరించి వాటికి గేట్లు ఏర్పాటు చేయాలి. అయితే కాంట్రాక్టర్లు తూము లకు చేయాల్సిన సిమెంట్ పని సక్రమం గా చేపట్టలేదని స్థానికులు అంటున్నారు. కొన్ని చెరువులకు పెట్టిన గేట్లు ఊడి పోతున్నాయని అసంతృప్తి వ్యక్తంచేస్తు న్నారు. కామంచికల్లు ఎర్రగుంట చె రువు, కావిరాజుగూడెంలోని ఊరకుంట, బాపనకుంట చెరువులకు ఏర్పాటు చేసిన గేట్లు ఊడిపోతున్నట్లు స్థానికులు స్పష్టం చేస్తున్నారు. తూములను కూడా సక్ర మంగా మరమ్మతులు చేయలేదని అంటున్నారు. నాసికరం పనుల వల్ల వెంటనే ఆ తూములు మళ్లీ మరమ్మతు లకు గురవుతున్నాయని వ్యాఖ్యానిస్తు న్నారు. చెరువులకు అలుగులు మర మ్మతులు చేయడంలో కూడా అధికా రులు నిర్లక్ష్యంగానే వ్యవహరించారన్న ఆరోపణ సైతం వినిపిస్తోంది. ఇక కావి రాజుగూడెం ఊరచెరువుకు అసలు అలుగే ఏర్పాటు చేయలేదని పలువురు పెదవి విరుస్తున్నారు. చెరువుల మరమ్మతు పనుల్లో భాగంగా పూడికతీత, చెరువు కట్టల బలోపేతం, తూముల ఆధునికీకరణ, అలుగులకు మరమ్మ తులు చేపట్టాలి. అయితే పూడికతీత పనులే సక్రమంగా సాగలేదని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో ప్రజలు, ప్రజాప్రతినిధులే ఉన్నతాధికా రులకు ఫిర్యాదులు చేసిన ఉదంతాలు సైతం ఉన్నాయి. చెరువు కట్టల బలోపేతం కార్యక్రమంలో అధికారులు ఉండడం వల్లే ఏడాదికే నెర్రలు బారు తున్నాయని అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికార యంత్రాంగం స్పం దించి చెరువుల కట్టలు పటిష్టంగా ఉం డేలా చర్యలు తీసుకోవాలని అంతా కోరుతున్నారు.

# ముందే రానున్న వానలు

రైతులకు వాతావరణ శాఖ శుభవార్త చెప్పింది. నైరుతి రుతు పవనాలు మే 29 నాటికి కేరళ తీరాన్ని తాకుతాయని ప్రకటించిం ది. జూన్ మొదటి వారంలో రాష్ట్రానికి చేరుకుంటాయని వెల్లడించింది. సహ జంగా జూన్ మొదటి వారంలో కేరళ తీరాన్ని తాకే నైరుతి రుతు పవనాలు ఈసారి కొంచెం ముందుగానే వస్తున్నా యి. ఈ ఏడాది కూడా సాధారణ వర్ష పాతం నమోదవుతుందని భారత వాతా వరణ శాఖ ఇప్పటికే ప్రకటించింది. జులై మధ్య నాటికి దేశమంతా వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించింది. రుతుపవనాలు దేశంలో ప్రవేశించిన తర్వాత మొదటి 15 రోజుల్లోనే దేశంలో సగం ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ ఏడాది నైరుతి రుతుపవ నాలు మూడ్రోజుల ముందే.. అంటే మే 29వ తేదీనే కేరళ తీరాన్ని తాకు తాయని వెల్లడించింది. మే 23వ తేదీ లోపే రుతుపవనాలు అండమాన్ దీవు లు, ఆగ్నేయ బంగాళాఖాతాన్ని తాకేం దుకు పూర్తి అనుకూల పరిస్థితులు ఉన్నాయని భారత వాతావరణ విభాగం తెలిపింది. భారతదేశపు 136 లక్షల కోట్ల రూపాయల ఆర్థిక వ్యవస్థకు జీవ గర్రగా నిలిచే నైరుతి రుతుపవనాలు కేరళలోకి సాధారణంగా జూన్ ఒకటిన ప్రవేశిస్తాయి. ఈసారి నాలుగు రోజులు అటూ ఇటూగా మే 29న కేరళ తీరాన్ని తాకుతాయని ఐఎండీ పేర్కొంది. వాతా వరణశాఖ వెలువరించిన తొలి అంచ నాల ప్రకారం ఈ ఏడాది సాధారణ వర్షపాతం నమోదుకానుంది. సాధారణ వర్షపాతం నమోదవుతుందని గత మూ డేండ్లుగా ఐఎండీ అంచనావేస్తూ వస్తు న్నది. జూన్–సెప్టెంబర్ మధ్య 96% –104% వర్షపాతం కురిస్తే అది సాధా రణంగా పరిగణిస్తారు. భారతదేశంలో 70% వర్షాలు ఈ కాలంలోనే పడు తాయి. వ్యవసాయ పనులు ప్రారంభం తోపాటు, వేసవి నుంచి ఊరట పొంద టానికి రుతుపవనాల ఆగమనంపై సర్వత్రా ఆసక్తి నెలకొని ఉంటుంది. దాదాపు సగానికిపై భారతీయ వ్యవసా యం వర్షాధారితమైన నేపథ్యంలో రైతుకు రుతుపవనాలే దిక్కు. అందుకే వానకాలం పంటే దేశంలో అత్యధికంగా ఉంటుంది. రుతుపవనాల ఆగమనంపై ఐఎండీ 2005 నుంచి ప్రకటనలు చేస్తు న్నది. 2017 వరకు చూస్తే ఈ పద మూడేండ్లకాలంలో 2015లో మినహా అన్ని సందర్భాల్లో ఐఎండీ అంచనాలు నిజమయ్యాయి. ఇదిలాఉంటే.. ప్రైవేటు వాతావరణ సంస్థ స్కైమెట్.. ఈ సారి రెండు రోజులు అటూఇటూగా మే 28న రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకుతాయని పేర్కొంది.



# బలోపేతంపై అధికార టీఆర్ఎస్ దృష్టి



స్థానిక, సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండడంతో అధికార టీఆర్ఎస్ పార్టీ బలోపేతంపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా ఎమ్మెల్యేల పనితీరు, నియోజకవర్గాల్లో పార్టీ పరిస్థితి, ఇన్‌చార్జుల బలం వంటి ప్రధాన అంశాలతో పాటు బలోపేతమవడానికి తీసుకోవాల్సిన చర్యలపై సర్వే చేపట్టింది. ఎమ్మెల్యేల పనితీరు తెలపడంతో పాటు పద్ధతి మార్చుకోవాలని సూచించడంతో పాటు, ఎమ్మెల్యేలు లేని చోట మంత్రి జగదీష్ రెడ్డి విస్తృతంగా పర్యటించేలా ఏర్పాట్లు చేశారు.స్థానిక సంస్థలతో పాటు సాధారణ ఎన్నికలు సమీపిస్తుండడంతో అధికార టీఆర్ఎస్ ఓటింగును ప్రభావితం చేసే అంశాలపై దృష్టి పెట్టింది. సీఎం కేసీఆర్‌కు కుడి భుజంగా మెలిగిన మంత్రి ఆదిలో రెండేళ్లపాటు హైదరాబాద్‌కే అత్యధిక సమయం కేటాయించారు. ముఖ్యమంత్రి సమావేశాలన్నింటిలోనూ ఆయన పాలుపంచుకోవడమే గాక రాష్ట్ర ప్రభుత్వం కీలక అంశాలపై వేసే మంత్రుల సబ్ కమిటీలన్నింట్లో ఆయనకు స్థానం కల్పిస్తూ సీఎం నిర్ణయాలు వెలువడుతున్నాయి. సీఎం కేసీఆర్ రెండేళుగా నియోజకవర్గాల్లో పార్టీ పరిస్థితి, ఎమ్మెల్యేల ప్రభావం, ఎమ్మెల్యే లేని చోట నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రభావం ఏ మేరకు ఉందన్న అంశాలపై సర్వే చేయించారు. స్థానికంగా జరుగుతున్న తప్పులు, వాటిని మెరుగుపర్చుకోవాల్సిన తీరును అధిష్ఠానం స్పష్టంగా చెప్పడమే గాక సర్వే నివేదికను ఎమ్మెల్యేల చేతికి సైతం అందించింది. సీఎం సర్వేలో మొదటి విడతలో మంత్రి జగదీష్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కు అత్తెసరు మార్కులు వచ్చాయి. భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి మినహా మిగిలిన వారందరికీ అంతంత మాత్రంగానే మార్కులు వచ్చాయి. దీంతో జిల్లాలో పాతుకుపోయిన కాంగ్రె?సను ఢీకొట్టాలంటే సంస్థాగతంగా శరవేగంగా మార్పులు జరగాలని సీఎం కేసీఆర్ భావించారు. ఆ నేపథ్యంలోనే మంత్రి జగదీష్‌రెడ్డి వారంలో కనీసంగా మూడు రోజుల పాటు సూర్యాపేట నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు.రెండేళ్లలో నియోజకవర్గానికి వందల కోట్ల నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఎమ్మెల్యే కిశోర్ నియోజకవర్గంలో రాత్రి నిద్రతో స్థానిక నేతలందరినీ అవగాహన చేసుకుని ముందుకు పోయే కార్యక్రమాలు పెంచారు. వీటితో పాటు మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, సి.లక్ష్మారెడ్డి, జోగు రామన్న, పోచారం, తుమ్మల, ఇంద్రకరణ్‌రెడ్డి, నాయిని నర్సింహారెడ్డి పర్యటనలు పెంచారు. మంత్రులు నియోజకవర్గాలకు వచ్చిన క్రమంలో స్థానికంగా అభివృద్ధి పనులకు అవసరమైన నిధులను ప్రకటింపజేసుకుంటున్నారు. ఎమ్మెల్యేలు వీరేశం, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, సునీతామహేందర్‌రెడ్డి స్థానికంగానే మకాం వేసి విస్తృతంగా పర్యటనలు పెట్టుకున్నారు.రాబోయే సాధారణ ఎన్నికల్లో ఎవరు అభ్యర్థి అయితే ఎమ్మెల్యే సీటు ఖాయమనే అంశంపై సీఎం కేసీఆర్ పలు మార్గాల్లో సమాచారం తెప్పించుకుంటున్నారు. గెలుపు గుర్రం కాదు అని భావించిన చోట సర్వే చేయించి రెండు మూడు పేర్లను సిద్ధంగా పెట్టుకున్నట్లు సమాచారం. ఆ నేపథ్యంలోనే నల్లగొండ నియోజకవర్గ ఇన్‌చార్జి దుబ్బాకను పక్కనబెట్టి కంచర్ల భూపాల్‌రెడ్డిని తెరపైకి తెచ్చారు. భూపాల్ గ్రాఫ్ ఎలా ఉందో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఎమ్మెల్యేలు లేని మరో రెండు నియోజకవర్గాల్లోనూ కొద్దికాలంలో మార్పులకు అవకాశమున్నట్లు సమాచారం. సిట్టింగ్ ఎమ్మెల్యేలున్న చోట రెండు నియోజకవర్గాల్లోనూ ఒకరిద్దరి పేర్లకు ప్రత్యామ్నాయం సిద్ధమైనట్లు తెలిసింది.ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే అభివృద్ధి నిధులు ఉండడంతో స్థానికంగా అధికార పార్టీకి ఇబ్బంది లేదు. పార్టీ ఎమ్మెల్యేలు లేని చోట బలోపేతంలో ఇబ్బందులు ఎదురవుతాయి. ఇన్‌చార్జిపై ఆర్థిక భారం, ముఠాల పోరు వంటి అంశాలు కీలకంగా ఉంటాయి. వీటిని అధిగమించి ఎమ్మెల్యేలు లేని చోట పార్టీ బలోపేతానికి మంత్రి విస్తృత పర్యటనలు, ప్రత్యేక దృష్టి అవసరమని నిర్ణయించారు. ఆ నేపథ్యంలోనే మంత్రి జగదీష్‌రెడ్డి ఆరు నెలలుగా మూడు జిల్లాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ప్రధానంగా పార్టీ ఎమ్మెల్యేలు లేని సూర్యాపేట, నల్లగొండ జిల్లాలకు అధిక సమయం కేటాయిస్తున్నారు. పర్యటనలు ఒక భాగమైతే నిధులు విడుదలైతేనే స్థానికంగా అభివృద్ధి పనులు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆర్థికంగా వెసులుబాటు ఉంటుందనేది బహిరంగ రహస్యం. దీంతో మంత్రి తన కోటా నుంచి పెద్ద ఎత్తున నిధులను ఎమ్మెల్యేలు లేని చోట కేటాయిస్తున్నారు.

## ఏమిటీ నిపా వైరస్.. దాని హిస్టరీ ఏంటి?

కొత్త వైరస్ మాట ఇప్పుడు దక్షిణాదిని వణికిస్తోంది. అంతుచిక్కని రీతిలో ఈ వైరస్ బారిన పడి కేరళలో పది మంది ఇప్పటికే మృత్యువాత పడ్డారు. మరో 12 మంది పరిస్థితి విషమంగా మారింది. మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఉండగా.. ఇదే కుటుంబానికి చెందిన మరో నలుగురి పరిస్థితి విషమంగా ఉండి.. ఐసీయులో చికిత్స పొందుతున్నారు. అంతుచిక్కని వైరస్ గా పేరున్న నిపా చరిత్ర ఏమిటి? దీని బారిన పడినోళ్లు ఎలాంటి పరిస్థితుల్ని ఎదుర్కొంటారన్న విషయాల్ని చూస్తే.. ఈ వైరస్ ను తొలిసారి 1998లో గుర్తించారు. మలేషియాలో కనుగొన్న ఈ వైరస్ అప్పట్లో 105 మంది మృతి చెందారు. అనంతరం ఈ వైరస్ సింగపూర్ లో బయటపడింది. పందుల్ని పెంచే పశు పోషకులు జ్వరం.. తలనొప్పి.. మగత.. మానసిక సంతులిత తగ్గటం.. శ్వాసకోశ ఇబ్బందులు.. ఎన్ సెఫలైటిస్ లాంటి లక్షణాలు కనిపిస్తాయి. తీవ్రత ఎక్కువైతే 24 నుంచి 48 గంటల్లో కోమాలోకి వెళ్లి మరణించే అవకాశం ఉంది. ఈ వైరస్ కు వ్యాక్సిన్ లేదు. గబ్బిలం.. పందులు.. కోతి.. పిల్లి లాంటి వాటి నుంచి ఈ వైరస్ సంక్రమించే ప్రమాదం ఉంది. తాజాగా ఈ వైరస్ లక్షణాలు కేరళలో గుర్తించారు. కొద్దిరోజులుగా ఆ రాష్ట్రానికి చెందిన కొందరికి జ్వరం.. తలనొప్పి.. శ్వాస సంబంధమైన సమస్యలతో ఆసుపత్రులకు వచ్చారు. వారి నుంచి సేకరించిన బ్లడ్ శాంపిల్స్ ను పుణేలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపారు. అక్కడ జరిపిన పరీక్షల్లో నైపా వైరస్ బారిన పడినట్లు గుర్తించారు.

## దేశంలో క్రిస్టియన్ల ఆగ్రహం..కోపం బీజేపీపైనేనా?

ఢిల్లీ ఆర్చ్ బిషప్ అనిల్ జోసెఫ్ థామస్ కౌటో క్రిస్టియన్ కమ్యూనిటీలకు రాసిన లేఖ కలకలం రేపుతోంది. ప్రతి శుక్రవారం చర్చిల్లో దేశంలో 2019లో కొత్త గవర్నమెంట్ రావాలని ప్రార్థించాలని ఆయన లేఖలో కోరారు. ప్రజాస్వామిక విలువలను పాటించే ప్రభుత్వం రావాలని అందరూ కోరుకోవాలని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో అల్లకల్లోల వాతావరణం ఉందని.. దేశంలో భారత రాజ్యాంగం నిర్దేశించిన ప్రజాస్వామ్య సూత్రాలు పాటించడం లేదని.. అందుకే కొత్త గవర్నమెంట్ దేశంలో రావాలని ప్రార్థించాలని సూచించారు. అనిల్ జోసెఫ్ తన లేఖలో దేశంలోని పరిస్థితులపై ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో లౌకిక వ్యవస్థకు ముప్పు వాటిల్లుతోందని.. మెరుగైన ప్రభుత్వం కోసం ప్రతి శుక్రవారం ఉపవాసం కూడా ఉండాలని.. ఇది మన జాతికి మేలు చేస్తుందని' కోరారు. ఢిల్లీ బిషప్ రాసిన లేఖ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ప్రధాని మోడీ అనుసరిస్తున్న పద్ధతులే క్రిస్టియన్ల కోపానికి కారణమై ఉండొచ్చని ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకులు విమర్శిస్తున్నారు. దేశంలో మైనార్టీలకు జరుగుతున్న అన్యాయంపై తాము చాలా రోజులుగా గళమెత్తామని.. కానీ ఇప్పుడు క్రిస్టియన్ల బిషప్ లేఖ చూశాక దేశంలోని మైనార్టీల్లో గూడు కట్టుకున్న వ్యతిరేకత బహిర్గతమైందని కాంగ్రెస్ అంటోంది.

# కేసీఆర్ కిట్ల పథకానికి తెలంగాణ ప్రభుత్వ ఎక్సెల్లెన్సీ అవార్డు

కేసీఆర్ కిట్ల పథకానికి అవార్డు రావడం పట్ల వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఇప్పటికే పలు అవార్డులు దక్కడమే కాకుండ, దేశం, రాష్ట్రాలను ఆకర్షిస్తున్నదని మంత్రి అన్నారు. అనేకమంది కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల మంత్రులు సీఎం లు సైతం అభినందించారని అన్నారు. గతంలో వైద్య ఆరోగ్య శాఖ కు కూడా అవార్డులు వచ్చాయన్నారు. ఇదంతా సీఎం కేసీఆర్ దిశా నిర్దేశం ప్రకారం చేయడం, సీఎం గారి ఆలోచనల మేరకు నడచుకోవడం వల్ల సాధ్యం అయిందన్నారు. అందు వల్ల మం త్రి లక్ష్మారెడ్డి సీఎం కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలి పారు. అలాగే, ఉన్నతాధికారులు, డాక్టర్లు, నర్సులు సిబ్బంది మంచి పనితీరు వల్ల సాధ్యం అయిందన్నారు. ఈ అవార్డు తమ బాధ్యతను పెంచిందని, మరింత పటిష్ఠంగా కేసీఆర్ కిట్ల పథకాన్ని అమలు చేసి మరింత ఎక్కువ ప్రజ ాభిమానాన్ని చూరగొంటామని మంత్రి చెప్పారు.జూన్ 3వ తేదీ 2017 న పేట్ల బురుజు హాస్పిటల్ లో సీఎం కేసీఆర్ చేతుల మీదుగా కేసీఆర్ కిట్ల పథకం ప్రారంభమైంది. దేశంలో ఏ రాష్ట్రంలో లేనన్ని పథకాలు తెలంగాణ లో అమలు అవుతుండగా, సీఎం కేసీఆర్ గారి పేరు మీదే ప్రారంభమైన ఈ పథకాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా రూపొందించారు. అంతేగాక గర్భిణీల ఆత్మగౌరవాన్ని పెంపొందించే రీతిలో దీన్ని రాష్ట్రంలో అమలు చేస్తున్నారు.గర్భిణీస్త్రీ కి సమాజంలో గౌరవం పెంచే విధంగా మరియు అన్ని దశలలో గర్భిణీస్త్రీకి ప్రభుత్వం అండగా ఉండి ఒక ఆరోగ్యమైన సమాజం కొరుకు ఒక బలమైన పునాది ఏర్పరచే విధంగా రూపొందించదానికి వీలుగా ముఖ్యమంత్రి గారు మానవతా దృక్పథంతో ఆలోచించి కేసీఆర్ కిట్ పథకం ప్రకటించారు.కేసీఆర్ – కిట్ – పథకంకు ముందు ఉమ్మడి రాష్ట్రం లోని తెలంగాణ ప్రాంతంలో సంవత్సరానికి 6 లక్షల 50 వేల ప్రసూతిలు జరుగుతుండగా, అందులో 30 శాతం మాత్రమే ప్రభుత్వ వైద్యశాలల్లో జరుగుతుండేవి. ప్రభుత్వ మరియు ప్రయివేట్ ఆసుపత్రులలో ఎక్కువగా ప్రసవాలు ఆపరేషన్ ద్వారా జరిగేవి. కేసిఅర్ – కిట్ పథకం ద్వారా గర్భిణీ స్త్రీలకు సేవలందించ డానికై సమగ్రమైన మూడంచెల విధానాన్ని మా ప్రభుత్వం రూపొందించింది. 6,34,789 గర్భిణి స్త్రీలకు వివిధ దశలలో 201.37సిఆర్ పంపిణీ చేశాము.ఆసుపతులన్నిటిలో రద్దీ పెరిగిందని,ఈ సేవల వల్ల ప్రభుత్వ ఆసుప తులలో ప్రసవాలు 31% నుండి 50%కు పెరిగాయన్నారు.సహజ ప్రసవాలు పెరిగి ఆపరేషన్ లు తగ్గాయి. ఐఎంఆర్ ( 39 నుండి 31) ;ఎంఎంఆర్ ( 92 నుండి 70) కు తగ్గాయని తెలిపారు. పెరిగిన రద్దీని తట్టుకోవడానికికైఉన్న ఆసుపత్రులలో – 24బీ 7 సేవలు అందించడానికి తగు ఏర్పా ట్లు చేసినట్లు వివరించారు.కొత్త 15 ఎంసిహెచ్ ఆసుపత్రులకు ప్రణాళికలు రుపొందించమని,జిల్లా, బోధనా ఆసుపత్రులలో అవసరమైన మేరకు అదనపు పడకల ఏర్పాటు చేశామన్నారు. మానవ వనరులకు అవసరమైనంతగా – అనుమతులు. ( రెగ్యు లర్ 4000 పోస్టు 1000 ఎన్ఎచ్ఎం



పోస్ట్ లు స్టాఫ్– కు దక్షత కార్యక్రం ద్వారా ప్రత్యేకమైన శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు .సిబ్బందికు / ఆసుపత్రి కి ప్రోత్సాహకాలు ( 2000/– ఒక ప్రసవానికి)సహజ ప్రసవ సేవందించడంలో ఆసుపత్రులలో డాక్టర్లకు సహాయానికి ప్రత్యేకమైన కాడర్ ఏర్పాటు. వీరికి తగు శిక్షణ కొరకై శిక్షణా కేంద్రాలు బాలింతలకు ప్రత్యేకమైన ఐసియు లను – నీలోఫార్ , పేట్లబుర్జ్ , గాంధీ, సుల్తాన్ బజార్ ఆసుపత్రులలో ప్రత్యేకమైన ఐసియు నెలకొల్పి బాలింతలకు ప్రసవానికి ముందు మరియు ప్రసవం తర్వాత సేవలనందించుతున్నాము. అవసరాన్ని బట్టి మిగితా ప్రసూతి ఆసుపత్రులలో ఏర్పాటు చేస్తా మన్నారు.పిల్లలకు సంబంధించిన ప్రత్యేకమైన ఐసియు లను 21 నుండి 34 కు పెంచి నవ జాత శిశువులకు అవసరమైన సేవలందించు తున్నామన్నారు.


# కర్ణాటక ముఖ్యమంత్రిగా కుమారస్వామి ప్రమాణ స్వీకారం

కర్ణాటకలో జేడీఎస్-కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వం కొలువుదీరింది. రాష్ట్ర 24వ ముఖ్యమంత్రిగా జేడీఎస్ అధినేత కుమారస్వామి ప్రమాణ స్వీకారం చేశారు. విధాన సౌధ తూర్పుద్వారం మెట్ల వద్ద ఏర్పాటు చేసిన భారీ వేదికపై ఆయనతో గవర్నర్ వాజుభాయ్ వాలా ప్రమాణం చేయించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ నేత పరమేశ్వర ప్రమాణంచేశారు. ఈ కార్యక్రమానికిభారీసంఖ్యలో కాంగ్రెస్, జేడీఎస్ నేతలు, ప్రజలు హాజరయాృరు.కుమారస్వామి ప్రభుత్వం బలనిరూపణ చేసుకున్న అనంతరం మిగతా మంత్రులు ప్రమాణస్వీకారం చేయనున్నారు. స్పీకర్ పదవిని కాంగ్రెస్‌కు కేటాయించగా.. డిప్యూటీస్పీకర్‌పదవి నిజేడీఎస్‌కుఇచ్చారు. ఒప్పందంలో భాగంగా కాంగ్రెస్‌కు 22 మంత్రి పదవులు.. జేడీఎస్‌కు 12 మంత్రి పదవులు దక్కనున్నాయి. కుమారస్వామి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడంది రెండోసారి. 2006లతొలిసారిగా ఆయనముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. అయితేఅప్పుడు కూడా సంకీర్ణ ప్రభుత్వమే ఏర్పాటవడం గమనార్హం. 2006లోభాజపాతో పొత్తు పెట్టుకుని సీఎం అయ్యారు. అయితే కేవలం 20 నెలలుమాత్రమే ముఖ్యమంత్రిగా ఉన్నారు. అధికార బదిలీకి ఆ పార్టీతో కుదిరిన ఒప్పందాన్ని ఉల్లంఘించటంతో 2007 నవంబరు 2న భాజపా మద్దతు కోల్పోయారు. దీంతో ఆయన సీఎం పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మూడువేల మందికిపైగా వీఐపీలు ప్రత్యేకఅతిథులుగా విచ్చేశారు. దేశవ్యాప్తంగా పలు పార్టీలకు చెందిన ప్రముఖులుహాజరయ్యారు. జేడీఎస్ జాతీయాధ్యక్షుడు, మాజీ ప్రధాని దేవెగౌడ, యూపీఏ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు రాహుల్ గాంధీ,కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు, కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్, పశ్చిమ్ బంగ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, దిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్, సమాజ్‌వాదీ పార్టీఅధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్, రాష్ట్రీయ జనతాదళ్ నేత తేజస్వి యాదవ్, బీఎస్పీ అధ్యక్షురాలు మాయావతి, సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారం ఏచూరి తదితరులు హాజరయ్యారుకుమారస్వామి ప్రమాణస్వీకారం కోసం బుధవారం బెంగళూరుకు వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు అక్కడ బిజీబిజీగా వున్నారు. పలువురు ప్రాంతీయ, జాతీయ పార్టీల నేతలతో భేటీ అయ్యారు. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్ర మమతాబెనర్జీ, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, బీఎస్పీ అధినేత్రి



మాయావతితో మాట్లాడారు. వీరి భేటీలలో బీజేపీయేతర పార్టీలతో జాతీయ స్థాయిలో సమావేశం ఏర్పాటుపై చర్చ జరిగింది దేశంలో ఉన్న ప్రాంతీయ పార్టీలన్నీ ఏకం కావాల్సిన తరుణం ఆసన్నమైందని చెప్పారు. జాతి ప్రయోజనాల కోసం అన్ని ప్రాంతీయ పార్టీలు కలసికట్టుగా పని చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. అన్ని ప్రాంతీయ పార్టీలను బలోపేతం చేసేందుకే అందరం వచ్చామని అన్నారు. ముఖ్యమంత్రిగా పదవీబాధ్యతలను చేపట్టబోతున్న కుమారస్వామిని కలిసి శుభాకాంక్షలు తెలిపేందుకే నేతలందరం వచ్చామని చెప్పారు. పార్టీలన్నీ అండగా ఉంటాయన్నారు. కేంద్రం పెత్తనానికి వ్యతిరేకంగా బీజేపీయేతర శక్తులు, ప్రాంతీయ పార్టలు ఏకతాటిపై రావాల్సిన అవసంర ఉందన్నారు.

# తెలంగాణ సీఎం రేస్.. కాంగ్రెస్ లో ఎవరు ముందు?



సముద్రం లాంటి కాంగ్రెస్ పార్టీ.. ఎంతో మంది నాయకులు.. సీనియర్లకు కొదవే లేదు.. అలాంటి అతిపెద్ద పార్టీలో కుర్చీ కోసం కుమ్ములాటలు మొదటి నుంచి ఉన్నాయి. ఉమ్మడి ఏపీలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు మాత్రమే కాంగ్రెస్ ఒక్కతాటిపై ఉంది. ఆయన నాయకత్వంలో నాయకులందరూ నాయనో భయానో ఐకమత్యంగా కలిసి పనిచేశారు. హైదరాబాద్ కు చెందిన సీనియర్ నేత పీజేఆర్ మాత్రమే వైఎస్ ను విభేదించేవారు. కానీ ఆ తర్వాత ఆయన కూడా వైఎస్ తో సఖ్యతతో ముందుకెల్లారు.. వైఎస్ మరణించాకే కాంగ్రెస్ పార్టీ చుక్కాని లేని నావలా తయారైంది.. కాంగ్రెస్ పార్టీని లీడ్ చేసే వారు లేకపోవడంతో గందరగోళం నెలకొంది. వైఎస్ మరణించాక.. రోశయ్య సీఎం కావడం.. ఆయన వల్ల కాకపోవడంతో తర్వాతి కాలంలో కిరణ్ కుమార్ రెడ్డి సీఎం అయ్యారు. తెలంగాణ ఏర్పాటు కావడంతో కాంగ్రెస్ పరిస్థితి ఏపీలో అడ్రస్ లేకుండా పోయింది. ఇక తెలంగాణలో అధికారంలోకి వస్తుందనుకున్న కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షానికి పరిమితమైంది. ప్రస్తుతం ప్రధాన ప్రతిపక్షంగా తెలంగాణలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ సర్వశక్తులు ఒడ్డుతోంది. కేసీఆర్ సారథ్యంలోని టీఆర్ ఎస్ ప్రభుత్వంపై పోరాడుతోంది. ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎవరు సీఎం అవుతారనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

1.ఉత్తమ్ కుమార్ రెడ్డి.. పీసీసీ చీఫ్ గా తెలంగాణ సీఎం రేసులో మొదటి స్థానంలో ఉన్నది ఉత్తమే.. ఈయనకు ఢిల్లీలోని కాంగ్రెస్ అధిష్టానం వద్ద మంచి పలుకుబడి ఉంది. ఒక వేళ అధికారంలోకి తీసుకొస్తే కాంగ్రెస్ పరిశీలించే మొదటి పేరు ఉత్తమే.. ఆర్థిక బలం పుష్కలంగా ఉండడం.. రెడ్డి సామాజికవర్గం కావడం ఉత్తమ్ కు కలిసివచ్చే అంశాలు.. గడిచిన ఎన్నికల్లో ఉత్తమ్ గెలవడంతోపాటు ఆయన భార్యను ఎమ్మెల్యేగా గెలిపించుకోగలిగారు.. పార్టీని ఒక్కతాటిపై నిలబెట్టలేకపోవడమే ఉత్తమ్ కు ఉన్న మైనస్ గా చెప్పవచ్చు.. వైఎస్ స్థాయిలో ఉత్తమ్ కు ప్రజల్లో చరిష్మా లేకపోవడమే ప్రధాన లోపంగా చెప్పవచ్చు..

2.జానారెడ్డి: నారెడ్డికి ప్రధానంగా ఉన్న లోపం నాయకును ఏకతాటిపైకి తీసుకురాగల సామర్థ్యం లేకపోవడమే.. ఇప్పటికి జీనారెడ్డి మాటలు వ్యవహారశైలి కాంగ్రెస్ లోని తోటి ఎమ్మెల్యేలకు అర్థం కావు.. అప్పుడప్పుడు ఆయన అధికారపక్షాన్ని పొగడుతూ సొంత పార్టీని తిడుతుంటారు. జానారెడ్డి లోని ఈ చాదస్త వైఖరిపై సెటైర్లు ఎన్నో ఉన్నాయి. ఎంత సీనియర్ అయినా కానీ ఆయనకు సీఎం పీఠం దక్కకపోవడానికి ప్రధాన కారణం ఆయన వ్యవహారశైలియే అంటారు కాంగ్రెస్ లోని పెద్దలు..

3.భట్టి విక్రమార్క:టీపీసీసీలో ఉత్తమ్ తర్వాత అత్యంత చురుకైన.. ప్రజాసమస్యలపై పోరాటం చేయగల నేత మల్లు భట్టి విక్రమార్కనే.. ఆయనకు ప్రజల్లో మంచి ఫాలోయింగ్ ఉంది.. ఖమ్మం జిల్లా మధర శాసనసభ ఎమ్మెల్యేగా భట్టి మంచి పేరు సంపాదించారు. అధికార పక్షాన్ని భట్టి చాలా సార్లు ఇరుకునపెట్టారు. భట్టి ప్రజాసమస్యలపై సంధించే ప్రశ్నలు పోరాటాలు ఆయనలోని నాయకత్వ శైలికి అద్ధం పడతాయి.. రైతుల విషయంలో భట్టి పోరాటం చాలా సార్లు ఢిల్లీ పెద్దలను కూడా ఆకట్టుకుంది. కాంగ్రెస్ కనుక అగ్ర సామాజికవర్గాలను కాదనుకుంటే భట్టి మంచి ప్రత్యామ్మాయం అనడంలో ఎలాంటి సందేహం లేదు..

4. కోమటిరెడ్డి:కోమటిరెడ్డి కి కాంగ్రెస్ లో చాలా పట్టు ఉంది. నల్గొండ రాజకీయాల్లో ఆయన ముద్ర ఆపారం.. అపార ప్రజాబలం ఉన్న కోమటిరెడ్డి ఆర్థికంగా కూడా బలంగా ఉన్నారు. వైఎస్ హయాంలో ఎన్నో ప్రాజెక్టు కాంట్రాక్టులు పట్టి.. ఇప్పటికీ కాంట్రాక్టర్ గా రాణిస్తున్నారు.

ఆర్థిక బలం ఉండడంతో రాజకీయాల్లోనూ ఆరితేరారు. ఎమ్మెల్యేగా వరుసగా గెలుస్తూ ప్రజల్లో అభిమానం చూరగొన్నారు. ఇటు ప్రజల్లో బలం.. అటు ఆర్థికంగా బలం గా ఉన్న కోమటిరెడ్డికి పార్టీని లీడ్ చేసే అవకాశమే రావడం లేదు.. వచ్చినా ఆయన దాన్ని సద్వినియోగం చేసుకోకుండా సీఎం పోటీలో వెనుకబడుతున్నారు.

## జూన్ 2న ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు


జూన్, 2 న పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే రాష్ట్ర అవతరణ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి పకడ్బందిగా ఏర్పా ట్లు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.ఎస్.కె.జోషి వివిధ శాఖల ఉన్నతాధి కారులను ఆదేశించారు. బుధవారం సచివాలయంలో రాష్ట్ర అవతరణ ఉత్సవం సందర్భంగా చేపట్టే కార్యక్రమాలపై వివిధ శాఖల అధికారు లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్య దర్శి అజయ్ మిశ్రా, డిజిపి మహేందర్ రెడ్డి, ముఖ్యకార్యదర్శులు అథర్ సిన్హా, రాజీవ్ త్రివేది, సునీల్ శర్మ, శివశంకర్, జయే ష్ రంజన్ కార్యదర్శులు బి.వెంకటేశం, బెన్ హర్ మహేశ్ దత్ ఎక్కా, హెచ్ ఎండిఏ కమీ షనర్ చిరంజీవులు, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ యోగితారాణా, అడిషనల్ డిజిపి తేజ్ దీప్ కౌర్ మీనన్, కమీషనర్ ఆఫ్ పోలీసు అంజనీకుమార్, ఫైర్ సర్వీసెస్ డిజి గోపి క్రిష్ణ, పోలీసు అధికారులు రాజీవ్ రతన్, జితేందర్, స్వాతి లక్రా, నార్త్ జోన్ డిసిపి సుమ తి, ప్రొటొకాల్ డైరెక్టర్ అర్విందర్ సింగ్, విశాలాక్షి, సోనుబాలాదేవి, సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ నాగయ్య కాంబ్లీ, కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.రాష్ట్ర అవతరణ దినోత్సవం అయిన జూన్ 2 న రాష్ట్ర ముఖ్య మంత్రి కె.చంద్రశేఖర్ రావు మొదట గన్ పార్క్ వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించిన అనంతరం పరేడ్ గ్రౌండ్స్ లో జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం ప్రసం గిస్తారన్నారు. సాంస్కృతిక శాఖ ద్వారా వివిధ రంగాలలో ప్రతిభ కనబరచిన వారికి అవా ర్డులను ప్రధానం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ట్రాఫిక్ రెగ్యులేషన్ కు సంబంధించి ప్రత్యేక దృష్టి సారించాలని,వేడుకలు ముగిసాక వాహనాలు క్రమపద్ధతిలో వెళ్లే విషయం ఆలోచించాలన్నారు.

# చర్యలు తీసుకున్నా మారని పనితీరు

బీసీ కార్పొరేషన్ పనితీరుతో రుణం కోసం దరఖాస్తు చేసుకోవాలనుకున్న అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారు. ఎన్ని ఉదంతాలు వెలుగుచూసినా సరైన చర్యలు తీసుకోక పోవడంతో ఆ శాఖ పనితీరు మారడం లేదు. తమకు రుణం కావాలని దరఖాస్తు చేసుకోవడానికి నిరుద్యోగులు వెళితే.. మీరు గతంలోనే రుణం తీసుకున్నారని.. రెండోసారి ఇవ్వడం కుదరదని దరఖాస్తుల దశలోనే తిరస్కరణకు గురవుతున్నాయి. కొత్త రుణం సంగతి దేవు డెరుగు.. గతంలో తమ పేరుతో అప్పు ఉండటంతో పలువురిలో ఆందోళన వ్యక్తమవుతోంది. పూర్తిస్థాయిలో విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని పలువురు బాధితులు జిల్లా పాలనాధికారులకు, బీసీ కార్పొరేషన్ అధికారులకు ఫిర్యాదులు చేశారు.బీసీ కార్పొరేషన్ ద్వారా రాయితీ రుణాల మంజూరు కోసం అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరణ గడువు ముగిసింది. ఈ ఏడాది ఫిబ్రవరి 23వ తేదీ నుంచి మొదలై.. ఈ నెల నాలుగో తేదీతో గడువు ముగిసింది. దీన్ని కూడా ఈ నెల 21వ తేదీ వరకు పొడిగించారు. రెండేళ్ల క్రితం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో జరిగిన అక్రమాల కారణంగా గతేడాదిలో బీసీలకు రుణాలు మంజూరు చేయలేదు. గతేడాది దరఖాస్తులను కూడా పరిగణనలోకి తీసుకోనున్నారు. జిల్లాలో 12464 మంది రూ.178కోట్లకు దరఖాస్తు చేసుకున్నారు. మంచిర్యాల జిల్లాలో 9881మంది రూ.190 కోట్లకు దరఖాస్తు చేసుకున్నారు. నిర్మల్ జిల్లాలో 8489 మంది రూ.140కోట్లకు, కుమురంభీం జిల్లాలో 3502మంది రూ.60కోట్ల రుణానికి దరఖాస్తు చేసుకున్నారు.రెండేళ్లుగా రాయితీ రుణాల మంజూరు లేకపోవడంతో గతంలో ఎన్నడూ లేని విధంగా బీసీ అభ్యర్థులు దరఖాస్తు చేసు కున్నారు. అయితే.. పలువురి అభ్యర్థుల దరఖాస్తులు ఆన్‌లైన్‌లో తిరస్కరణకు గురయ్యాయి. 2015-16లో బీసీ కార్పొరేషను ద్వారా 1407 మందికి రూ.21.78కోట్ల బ్యాంకు రుణాలను పంపిణీ చేశారు. ఇందులో రూ.13కోట్ల వరకు ప్రభుత్వం రాయితీని అందించింది. ఈ రుణాలను అందించడంలో అక్రమాలు జరిగాయి. బీసీ కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది, బ్యాంకర్లు దళారులు కలిసి రుణాలు కాజేశారు. ఇప్పటికే ప్రస్తుత ఆదిలాబాద్ జిల్లాలో రూ.కోటకిపైగా రాయితీ కాజేసినట్లు తెలిసింది. బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 24మంది పేర్లతో దాదాపు రూ.20లక్షలు, ఎస్‌బీఐలో 12మంది పేరుతో రూ.10లక్షలు రాయితీ సొమ్మును కాజేసినట్లు తేలడంతో ఆ సొమ్మును తిరిగి బ్యాంకర్లు బీసీ కార్పొరేషన్‌కు చెల్లించారు. ఈ మొత్తాన్ని తిరిగి ప్రభుత్వానికి పంపారు. ఈ అవినీతి అక్రమాల్లో కొం దరు బాధ్యులపైన చర్యలు కూడా తీసుకున్నారు. కొత్త జిల్లాలకు రికార్డులు కూడా పంపలేదు. ఆదిలాబాద్‌లోనే వాటికి సంబంధించిన పలు దస్త్రాలను మాయం చేశారు. వాస్తవానికి అప్పట్లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల పేర్లమీద రుణం మంజూరైంది. ఆ రాయితీ సొమ్మును వేరొకరి పేర్ల మీద బ్యాంకు ఖాతాలు తెరచి కాజేశారు. అప్పట్లో రుణం మంజూరైన విషయాన్ని బ్యాంకర్లు రహస్యంగా ఉంచారు.

# చేప మందుకు ఏర్పాట్లు

:జూన్ 8 వ తేదిన నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో పంపిణీ చేసే ఉచిత చేపప్రసాదం కోసం వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాకుండా అన్ని చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.ఎస్.కె.జోషి అధికారులను ఆదేశించారు.శనివారం సచివాలయంలో చేప ప్రసాదం పంపిణీ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సి.యస్ సమన్వయసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సి.యస్ మాట్లాడుతూ చేపప్రసాదానికై వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలన్నారు. చేప ప్రసా దం కోసం నగరం నుండే కాకుండా ఇతర జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుండి



సైతం ప్రజలు పెద్ద ఎత్తున వస్తుంటారని, అన్ని శాఖల అధికా రులు సమన్వయంతో వ్యవహరించి ఏర్పాట్లను పర్యవేక్షించాలన్నారు. జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుండి వచ్చే ప్రజల కోసం ప్రత్యేకంగా ఆర్టీసి బస్సులను నడపనున్నట్లు అధికారులు సి.యస్ కు వివరించారు. చేప ప్రసాదం కోసం వచ్చే వారికి మత్స్య శాఖ నుండి అవసరమైన చేప పిల్లలను సరఫరా చేయనున్నట్లు ఆ శాఖ అధికారులు వివరించారు.

చేప ప్రసాదం కోసం వచ్చే ప్రజల కోసం ఎక్కువ సంఖ్యలో కౌంట ర్లను ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆయన పోలీసు అధికారులకు సూచించారు. చేప ప్రసాదం కోసం వచ్చే వారు క్యూలైన్లలో వెళ్ళేందుకు భారికేడ్లను ఏర్పాటు చేయాలని, గత సంవత్సరం అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అవసరమైన మార్పులు చేర్పులతో పాటు వాటర్, వెదర్ ప్రూఫ్ ఏర్పాట్లు చేయాలని సి.యస్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు అసౌకర్యం కలుగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకై అవసరమైన సి.సి.కెమ రాలను ఏర్పాటు చేయాలన్నారు. త్రాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా వాటర్ వర్క్స ఆధ్వ ర్యంలో కౌంటర్లను ఏర్పాటు చేసి మంచినీటిని సరఫరా చేయాలన్నారు. ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ దాని పరిసర ప్రాంతాలలో ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులను పర్యవేక్షించాలని జిహెచ్ ఎంసి అధికారులను సి.యస్ ఆదేశించారు. ప్రజల అవసరాలకనుగుణంగా ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో మొబైల్ టాయిలేట్స్ ను ఏర్పాటు చేయాలన్నారు.చేపప్రసాదం కోసం వచ్చే ప్రజలకు వైద్య సదుపాయం కోసం అంబులె న్సులను అందుబాటులో ఉండేలా చూడాలని అవసరమైన మేరకు హెల్త్ క్యాంపులను కూడా ఏర్పాటు చేయాలన్నారు. అగ్నిమాపక శాఖ అధ్వర్యంలో ఫైర్ టెండర్స్ ఏర్పాటు చేయాల న్నారు. ఈ సమావేశంలో ముఖ్యకార్యదర్శి అధర్ సిన్హా, మత్స్యశాఖ కమిషనర్ సువర్ణ, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ యోగితారాణా, నగర పోలీస్ కమిషనర్ అంజనీకుమార్, ఫైర్ సర్వీసెస్ డిజి గోపి క్రిష్ణ, జిహెచ్ ఎంసి అడి షనల్ కమిషనర్ భారతి హోళికేరి, బత్తిన హరి నాథ్ గౌడ్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తొలి పలుకు
THOLI PALUKU
Year 2018
Excellence & Leadership
Last date to receive Nominations 15 May 2018
పురస్కారాల వర్గాలు
Awards Categories
AWARDS
లలిత కళలు — Arts
విద్య — Education
సమాజ సేవ — Social Services
క్రీడలు — Sports
జర్నలిజం ,సాహిత్యం — Environment & Social justice
ప్రజా సేవ — Journalism & Literature
సాంస్కృతిక — Public / Public Services
కులం సేవ — Cultural
విశిష్ట , సేవా విజయాలు — Community Service
సినిమా,సంగీతం — Special Achievements
రాజకీయం — Cinema / Music
జ్యూరీ అవార్డ్స్ — Politics
Jury Awards
తొలి పలుకు ప్రతిభా పురస్కారాలు
Nominations Invited
Tholi Paluku - News Paper & Channel announces excellence & Leadership Awards Program for distinguished personalities who excelled in various fields for the year 2017.
For details contact : 73307 58816 / 88856 29415
tholipalukunews@gmail.com tholipalukunews.com YouTube tholipalukunews

తొలి పలుకు
First voice
తొలి పలుకు పత్రికకు రిపోర్టర్లు, ఫోటో జర్నలిస్టులు కావలెను
సంప్రదించండి
8885629415 / 8712811991/8790207749
ఈమేల్: tholipalukunews@gmail.com

Printed, Published and Owned by D.KUMARA SWAMY, Printed at M/s SRI CHARAN OFFSET PRINTERS, D.No. 1-1-178/A Chikadapally, Hyderabad - 500 020. Telangana State and published from Flat No. 402 & 403, Maheshwari Apartments, 4th Floor, Opp : Ganajpath Complex, Yosufguda, Hyderabad, Telangana State. Editor : D.KUMARA SWAMY, RNI Reg.No. TELTEL/2017/74417 Cell : 9959912341, email : tholipalukunews@gmail.com.